RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

ఇడుపు కాయితం సినిమాపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన కవిత 2

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 150 | జూన్ 29 సోమవారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 150 | JUN 29 Monday 2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |

# విస్తరించిన రుతుపవనాలు

## రెండు రాష్ట్రాల్లో ఊపందుకున్న వర్షాలు



**హైదరాబాద్ / విశాఖపట్నం జనసంఘర్షణ**

ఏపీలో నేడు వర్షాలు పడే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వానలు కురవనున్నాయి. వాతావరణ శాఖ సూచనల మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా పిడుగులు పడే ప్రమాదం ఉన్నందున జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. రైతులు, బయట తిరిగే వారు తగిన సూచనలు పాటించాలి. ఏయే జిల్లాల్లో వర్ష సూచన శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో వాతావరణం మారనుంది. ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో వర్షాలు నమోదవుతాయి. ప్రకాశం, నెల్లూరు, మార్కాపురం జిల్లాలతో పాటు రాయలసీమ ప్రాంతాల్లోనూ చినుకులు పడనున్నాయి. రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాల్లో కూడా అక్కడక్కడ వర్షాలు కురిసే ఛాన్స్ ఉంది. వర్షాల ప్రభావంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు అందుతున్నాయి. వర్షం పడే సమయంలో చెట్ల కింద ఉండటం ప్రమాదకరం. ముఖ్యంగా పొలాల్లో పని చేసే వారు, బహిరంగ ప్రదేశాల్లో ఉండేవారు జాగ్రత్త వహించాలి. ఉరుములు వస్తున్నప్పుడు విద్యుత్ స్తంభాలకు, రేకుల షెడ్లకు దూరంగా ఉండటం మంచిది. స్థానిక అధికారులు ఇచ్చే హెచ్చరికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ సురక్షితమైన ప్రదేశాల్లో ఉండాలి. అకాల వర్షాల వల్ల ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వం కోరుతోంది. తెలంగాణలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ స్పష్టం చేసింది. రాబోయే రెండు రోజుల పాటు

➤ మిగతా 2వ పేజిలో..

### భారీ ఎత్తున ప్రాణ

# నష్టానికి కుట్ర

### మొహర్రం ఊరేగింపును లక్ష్యంగా మారణ హోమం





**బొంబాయి జనసంఘర్షణ**

ముంబై నగరంలో మొహర్రం ఊరేగింపును లక్ష్యంగా చేసుకుని భారీ ఎత్తున ప్రాణనష్టం కలిగించేందుకు జరిగిన ఒక ఘోరమైన కుట్రను పోలీసులు భగ్నం చేశారు. ఈ ఊరేగింపులో విషపు క్యాప్సూల్స్ (మాత్రలు) పంపిణీ చేసి మారణహోమం సృష్టించాలని ప్రయత్నించిన ఫయాజ్ అనే వ్యక్తిని భద్రతా దళాలు అదుపులోకి తీసుకున్నాయి. నిందితుడి నుంచి పోలీసులు ప్రాణాంతకమైన 14,900 విషపు పిల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. విచారణలో భాగంగా అతడు ఇప్పటికే మరో 30,000

➤ మిగతా 2వ పేజిలో..

# మిడిల్ ఈస్ట్‌లో మరోసారి ఉద్రిక్తతలు

### అమెరికా మిలిటరీ స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులు



**బహ్రెయిన్ జనసంఘర్షణ**

పశ్చిమాసియా (మిడిల్ ఈస్ట్) ప్రాంతంలో మరోసారి యుద్ధ వాతావరణం నెలకొంది. అంతర్జాతీయంగా తీవ్ర ఆందోళన కలిగిస్తూ కువైట్, బహ్రెయిన్ దేశాల్లో ఉన్న అమెరికా మిలిటరీ స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులు, ఆత్మాహుతి డ్రోన్లతో భారీ దాడులకు తెగబడింది. కువైట్ పరిధిలోని అలీ అల్ సేలం ఎయిర్‌బేస్‌తో పాటు, బహ్రెయిన్‌లోని పోర్ట్ సల్మాన్‌లో ఉన్న అమెరికాకు

➤ మిగతా 2వ పేజిలో..

# 'గ్రీన్ హైడ్రోజన్ రైలు' తుది దశ ప్రయోగాలు



**న్యూఢిల్లీ జనసంఘర్షణ**

భారత రవాణా రంగంలో పర్యావరణ విప్లవానికి నాంది పలికే అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. దేశంలోనే మొట్టమొదటి సారిగా పూర్తి స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన 'గ్రీన్ హైడ్రోజన్ రైలు' తుది దశ ప్రయోగాలను విజయవంతంగా పూర్తి చేసుకుంటోంది. పర్యావరణ కాలుష్యాన్ని పూర్తిగా తగ్గించి, సున్నా కర్బన ఉద్గారాలే (వతీశీ ఋతీఎశీఅ ఋఎఱంంఱశీఅం) లక్ష్యంగా భారత రైల్వే శాఖ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్టు పట్టాలపైకి వచ్చేందుకు సిద్ధంగా ఉంది. ఇటీవల శనివారం నాడు ఢిల్లీ-జింద్ పరిధిలోని జింద్-సోనిపట్ మార్గంలో నిర్వహించిన హై-స్పీడ్ ట్రయల్స్‌లో ఈ రైలు ఏకంగా గంటకు 120 కిలోమీటర్ల గరిష్ఠ వేగాన్ని అందుకొని ఇంజనీర్లను ఆశ్చర్యపరిచింది. అయితే భద్రతా కారణాల దృష్ట్యా, ప్రయాణికులకు సేవలు అందించే సమయంలో దీని గరిష్ఠ వేగాన్ని గంటకు 75 కిలోమీటర్లకే పరిమితం చేయనున్నారు. ఈ ప్రయోగాల్లో రైలు యొక్క స్టెబిలిటీ, ఎమర్జెన్సీ బ్రేకింగ్ సిస్టమ్ పనితీరును నిపుణులు క్షుణ్ణంగా పరిశీలించారు. గ్రీన్ హైడ్రోజన్ రైలు ప్రత్యేకతలు మరియు సాంకేతికత పాత డీజిల్ ఎలక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్ ౖలును అత్యాధునిక హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ పవర్ రైలుగా మార్చడం ఈ ప్రాజెక్టులోని విశేషం. హైదరాబాద్‌కు చెందిన ప్రసిద్ధ సంస్థ 'మేధా సర్వో డ్రైవ్స్', కెనడాకు చెందిన 'బ్యాలార్డ్ పవర్ సిస్టమ్స్' భాగస్వామ్యంతో ఈ అద్భుత సాంకేతికతను అభివృద్ధి చేసింది. మొత్తం 10 కోచ్‌లు ఉండే ఈ రైలులో రెండు చివర్లలో పవర్ కార్లు ఉంటాయి. ఒక్కోటి 1200 కిలోవాట్ల చొప్పున మొత్తం 2400 కిలోవాట్ల విద్యుత్‌ను

➤ మిగతా 2వ పేజిలో..

# మామిడి ఎగుమతులపై జోక్యం చేసుకోండి

### కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ఏపీ సీఎం ఒక లేఖ

**అమరావతి జనసంఘర్షణ**

ఆంధ్రప్రదేశ్‌లో తోతాపురి మామిడి పండించే రైతులు ప్రస్తుతం ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక సంక్షోభంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. ఈ విషయంలో జోక్యం చేసుకుని రాష్ట్ర రైతులకు అండగా నిలవాలని కోరుతూ కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు సీఎం ఒక లేఖ రాశారు. అంతర్జాతీయంగా చోటుచేసుకున్న భౌగోళిక,



ఆర్థిక పరిణామాల వల్ల మ్యాంగో పల్ప్ (మామిడి గుజ్జు)

➤ మిగతా 2వ పేజిలో..

# కేసీఆర్ కుటుంబాన్ని శాశ్వతంగా బహిష్కరించారు

### తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడి

**హైదరాబాద్ జనసంఘర్షణ**

తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లా పర్యటనలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఆయన కుటుంబంపై మునుపెన్నడూ లేనంత ఘాటుగా విరుచుకుపడ్డారు. గత పదేళ్ల బీఆర్ఎస్ దుర్మార్గుల పాలనకు విసిగిపోయిన తెలంగాణ ప్రజలు.. కేసీఆర్ కుటుంబాన్ని రాజకీయంగా శాశ్వతంగా బహిష్కరించారని ఆయన నల్గొండ బహిరంగ సభ సాక్షిగా ప్రకటించారు. గత బీఆర్ఎస్ పాలనకు,



➤ మిగతా 2వ పేజిలో..

# భారీ ఎత్తున ప్రాణ నష్టానికి కుట్ర

**మొదటిపేజీ తరువాయి..** క్యాప్సూల్స్‌తో పాటు, భారీ ఎత్తున కెమికల్స్ తయారీకి వాడే 50 కిలోల ఎలుకల మందును కూడా ఆర్డర్ చేసినట్లు అధికారులు గుర్తించారు. ఏకంగా 15,000 మందిని పొట్టనబెట్టుకోవడమే తన టార్గెట్ అని, ఈ ఘాతుకాన్ని తాను ఏదో ఒక గొప్ప కార్యంగా భావించి చేస్తున్నానని నిందితుడు విచారణలో వెల్లడించడం తీవ్ర కలకలం రేపుతోంది. అంతర్జాతీయ లింకులపై పోలీసుల ఆరా నిందితుడైన ఫయాజ్ సాధారణ అక్షరాస్యుడు కాదని, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో దీదీూ (బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్) చదివిన ఉన్నత విద్యావంతుడు కావడం గమనార్హం. ఉన్నత చదువులు చదివిన వ్యక్తి ఇలాంటి తీవ్రవాద ఆలోచనల వైపు మళ్లడం వెనుక పెద్ద నెట్‌వర్క్ ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో ఇతడు ఇరాన్, ఇరాక్ వంటి దేశాలలో పర్యటించినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. ఈ నేపథ్యంలో, అతడికి విదేశాల్లో ఎవరితోనైనా సంబంధాలు ఉన్నాయా, ఈ భారీ మొత్తంలో విషపు మాత్రలు సేకరించడానికి నిధులు ఎక్కడి నుంచి వచ్చాయి, మరియు ఈ ఘోర కుట్ర వెనుక అసలు మాస్టర్‌మైండ్స్ ఎవరున్నారనే కోణంలో ముంబై పోలీసులు మరియు దర్యాప్తు సంస్థలు లోతుగా విచారణ జరుపుతున్నాయి.

# మామిడి ఎగుమతులపై జోక్యం చేసుకోండి

**మొదటిపేజీ తరువాయి..** ఎగుమతులు నిలిచిపోయాయని, దీని ప్రభావం స్థానిక మార్కెట్‌పై తీవ్రంగా పడిందని ఆయన లేఖలో వివరించారు. ఎగుమతులు లేకపోవడంతో ప్రాసెసింగ్ పరిశ్రమలు మామిడి కొనుగోళ్లను నిలిపివేశాయని, ఫలితంగా తోతాపురి రకం మామిడి ధరలు మార్కెట్‌లో ఒక్కసారిగా పడిపోయి రైతులు భారీ నష్టాల్లో కూరుకుపోయారని చంద్రబాబు కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ అమలు న్ నుండి ఆగస్టు వరకు తోతాపురి మామిడి కొనుగోళ్ల సీజన్ కొనసాగుతుందని, ఈ తరుణంలో రైతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే రంగంలోకి దిగాలని ముఖ్యమంత్రి కోరారు. ధరల పతనాన్ని అడ్డుకోవడానికి కేంద్ర ప్రభుత్వం 'మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్' రైతుల మద్దతు ధరల జోక్య పథకం) అమలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా, ప్రైస్ డెఫిషియెన్సీ పేమెంట్ స్కీమ్ (్రణూూ -- ధరల వ్యత్యాస చెల్లింపు పథకం) కింద రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కేంద్రం రూ. 281 కోట్ల రూపాయల తక్షణ సహాయాన్ని మంజూరు చేయాలని చంద్రబాబు తన లేఖలో గట్టిగా డిమాండ్ చేశారు. కేంద్రం సానుకూలంగా స్పందించి ఈ నిధులు విడుదల చేస్తేనే మామిడి సాగుదారులను సంక్షోభం నుండి గట్టెక్కించగలమని సీఎం పేర్కొన్నారు.

## గంజాయి స్మగ్లింగ్ ముఠా పట్టివేత

**శంషాబాద్‌లో భారీ ఆపరేషన్**

**ఎస్కార్ట్ వాహనంతో పాటు మరి కొన్ని వాహనాలతో కాన్వాయ్**

**110 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు**

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగర శివార్లలో అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న ఒక ముఠాను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. శంషాబాద్ డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ , ఆదిబట్ల పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఈ భారీ ఆపరేషన్‌లో సుమారు 110 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు శంషాబాద్ డీసీపీ రాజేష్ మీడియాకు వెల్లడించారు. సీజ్ చేసిన గంజాయి విలువ మార్కెట్లో రూ. 56 లక్షలు ఉంటుందని ఆయన తెలిపారు. ఈ స్మగ్లింగ్ రాకెట్‌కు సంబంధించి నలుగురు అంతర్రాష్ట్ర గంజాయి పెడ్లర్లను అరెస్ట్ చేయడంతో పాటు, రవాణాకు ఉపయోగించిన 2 కార్లు , 4 సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ ముఠా ఒడిశా రాష్ట్రం నుండి మహారాష్ట్రకు హైదరాబాద్ మీదుగా గంజాయిని అక్రమంగా తరలిస్తోంది. ఇందుకోసం టాటా హారియర్, మారుతి ఎర్టిగా వంటి లగ్జరీ వాహనాలను వినియోగించారు. పోలీసులకు దొరకకుండా ఉండేందుకు వీరు ఎంతో పకడ్బందీగా ప్లాన్ చేశారు. ఇందులో ఒక వాహనాన్ని 'పైలట్' వాహనంగా ముందు పంపిస్తూ.. మార్గమధ్యంలో ఎక్కడైనా పోలీస్ చెక్‌పోస్టులు, తనిఖీలు ఉన్నాయా అనే సమాచారాన్ని వెనుక గంజాయితో వస్తున్న వాహనానికి అందిస్తూ ఎస్కార్ట్‌గా వ్యవహరించేవారు. టోల్ గేట్లలో పోలీసుల నిఘాకు చిక్కకుండా ఉండేందుకు స్మగ్లర్లు చాకచక్యంగా వాహనాలకు నకిలీ మహారాష్ట్ర నెంబర్ ప్లేట్లను ఉపయోగించారు. అంతేకాకుండా, సాధారణ ఫోన్ కాల్స్ చేస్తే పోలీసులు ట్యాప్ చేస్తారనే భయంతో, ఒకరికొకరు సమాచారం ఇచ్చుకోవడానికి కేవలం ఇంటర్నెట్ కాలింగ్ (యాప్స్) మాత్రమే వాడుతూ నిఘా తప్పించుకునే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ, పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన టాస్క్ ఫోర్స్ పోలీసులు బొంగులూరు ఔటర్ రింగ్ రోడ్ గేట్ సమీపంలో ఈ రెండు వాహనాలను అడ్డుకుని గంజాయిని పట్టుకున్నారు. స్మగ్లర్లు ఒడిశాలోని బెర్హంపూర్‌కు చెందిన సరఫరాదారు ప్రభిత్ర ప్రధాన్ నుండి కేవలం రూ. 4 వేలకే కిలో గంజాయిని కొనుగోలు చేస్తున్నట్లు విచారణలో తేలింది. ఆ గంజాయిని మహారాష్ట్రకు తరలించి అక్కడ వినియోగదారులకు కిలో రూ. 20 వేల నుండి రూ. 30 వేల వరకు విక్రయిస్తూ భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. కాగా, ఈ ముఠాలో కీలకమైన ప్రధాన సూత్రధారి

# 'గ్రీన్ హైడ్రోజన్ రైలు' తుది దశ ప్రయోగాలు

**మొదటిపేజీ తరువాయి..** ఉత్పత్తి చేస్తాయి. బ్రాడ్ గేజ్ రైల్వే ట్రాక్‌పై నడిచే ప్రపంచంలోనే అత్యంత పొడవైన, అత్యంత శక్తివంతమైన హైడ్రోజన్ రైలుగా ఇది రికార్డు సృష్టించింది. అదనపు శక్తి కోసం బ్యాటరీ బ్యాకప్‌తో పాటు, బ్రేకులు వేసినప్పుడు వెలువడే శక్తిని తిరిగి విద్యుత్‌గా మార్చే 'రీజనరేటివ్ బ్రేకింగ్' సిస్టమ్ ఇందులో ఉంది.

ఈ రైలు ఎలా పనిచేస్తుంది? మైలేజ్ ఎంత?

ఈ రైలు నడవడానికి ఎలాంటి డీజిల్ లేదా సాధారణ విద్యుత్ గ్రిడ్ అవసరం లేదు. రైలులోని ఫ్యూయల్ సెల్స్, అందులో నింపిన హైడ్రోజన్ ఇంధనాన్ని గాలిలోని ఆక్సిజన్‌తో రసాయనిక చర్య జరిపించడం ద్వారా కరెంట్‌ను ఉత్పత్తి చేస్తాయి. ఈ ప్రక్రియలో పొగకు బదులు కేవలం నీటి ఆవిరి, వేడి మాత్రమే బయటకు వస్తాయి. అందువల్ల వాతావరణానికి ఎలాంటి హాని జరగదు.'హైడ్రోన్ ఫర్ హెరిటేజ్'.. త్వరలోనే ప్రయాణికులకు అందుబాటులోకి! భారత ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక 'హైడ్రోజన్ ఫర్ హెరిటేజ్' ప్రాజెక్టులో భాగంగా దీనిని రూపొందించారు. సాధారణ విద్యుద్దీకరణ (జశ్రీవష్‌ితీఱటఅఱష్ఱశీఅ) సాధ్యం కాని కొండ ప్రాంతాలు, పర్యాటక ప్రాంతాలైన ఊటీ (నీలగిరి), డార్జిలింగ్ వంటి హెరిటేజ్ రూట్లలో ఈ పర్యావరణ హిత రైళ్లను నడపాలని రైల్వే శాఖ భావిస్తోంది. ఈ పైలట్ ప్రాజెక్ట్ కింద ఒక్కో రైలు తయారీకి రూ.80 కోట్లు, మౌలిక వసతుల కోసం రూ.70 కోట్ల వరకు ఖర్చు అవుతోంది.

ఇప్పటికే జర్మనీ, చైనా, జపాన్ వంటి అగ్రదేశాలు మాత్రమే ఈ టెక్నాలజీని సాధించగా, ఇప్పుడు భారత్ కూడా ఆ ఎలైట్ క్లబ్‌లో చేరింది. రైల్వే బోర్డు నుండి అధికారిక ఆమోదం పొందిన ఈ గ్రీన్ రైలు, త్వరలోనే దేశప్రజలకు అందుబాటులోకి రానుంది.

# కేసీఆర్ కుటుంబాన్ని శాశ్వతంగా బహిష్కరించారు

**మొదటిపేజీ తరువాయి..** ప్రస్తుత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనకు మధ్య ఉన్న వ్యత్యాసంపై అసెంబ్లీ వేదికగా చర్చకు రావాలని ప్రతిపక్షానికి రేవంత్ రెడ్డి బహిరంగ సవాల్ విసిరారు. ఇరు పార్టీల ఎన్నికల మేనిఫెస్టోల అమలు, ఇచ్చిన హామీల ప్రగతిపై అసెంబ్లీలో ఎన్ని రోజులైనా సుదీర్ఘ చర్చ పెట్టడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, దమ్ముంటే ప్రతిపక్ష నేతలు సభకు రావాలని సవాల్ విసిరారు. ఫోన్ ట్యాపింగ్ ఉదంతంపై తీవ్ర వ్యాఖ్యలు.. 'పాపాల భైరవుడు' అంటూ ధ్వజం గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన సంచలన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని ప్రస్తావిస్తూ సీఎం రేవంత్ రెడ్డి అత్యంత తీవ్రమైన పదజాలంతో కేసీఆర్‌పై ధ్వజమెత్తారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని చివరకు భార్యాభర్తల వ్యక్తిగత ఫోన్ సంభాషణలను కూడా ట్యాప్ చేసి విన్న వికృత మనస్తత్వం వారిదని మండిపడ్డారు. "అలాంటి పాపాల భైరవుడు మళ్లీ అధికారంలోకి ఎందుకు రావాలి? సొంత పౌరుల రహస్యాలను దొంగతనంగా విన్న వాడిని ఏం చేయాలి.. చేయితో కొట్టాలా? చెప్పుతో కొట్టాలా?" అంటూ రేవంత్ రెడ్డి చేసిన సంచలన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో దావానలంలా వ్యాపించాయి. పదేళ్లు రాష్ట్రాన్ని దోచుకుని, ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేసిన వారు ఈరోజు ప్రజా ప్రభుత్వంపై విమర్శలు చేయడం హాస్యాస్పదమని సీఎం ఎద్దేవా చేశారు.

# డబుల్ ఇంజన్ సర్కార్ కాదు.. డబుల్ లీకుల సర్కార్

**కాక్రోచ్ జనతా పార్టీ చీఫ్ అభిజిత దీప్కే**

ముంబై, : మహారాష్ట్ర టెట్ పేపర్ లీక్ పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఎగ్జామ్ పేపర్ లీకులను అరికట్టలేకపోయాయి..బీజేపీది డబుల్ ఇంజన్ సర్కార్ కాదు.. డబుల్ లీకులు సర్కార్ అని కాక్రోచ్ జనతా పార్టీ చీఫ్ అభిజిత దీప్కే తీవ్రంగా విమర్శించారు. లీకులు లేకుండా ఏ చిన్న ఎగ్జామ్ కూడా బీజేపీప్రభుత్వం నిర్వహించలేవని రుజువైందని.. పోటీ నిర్వహణలో బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని.. బీజేపీ సాధించిదల్లా రాజకీయ పార్టీలను విడగొట్టడం, ఎమ్మెల్యేలు, ఎంపీలను ప్రలోభ పెట్టడమే అభిజిత్ దీప్కే అన్నారు. శనివారం మహారాష్ట్ర టీచర్ ఎలిజిబిటీ టెస్ట్ ఎగ్జామ్ పేపర్ లీక్ అయిన విషయం తెలిసిందే.. రేపు అంటే జూన్ 28న ఎగ్జామ్ నిర్వహించాల్సి ఉండగా ఒకరోజు ముందు ఎగ్జామ్ పేపర్ లీక్ కావడంపై దేశవ్యాప్తంగా దుమారం రేగుతోంది. ఇప్పటికే నీట్ పేపర్, సీబీఎస్ ఈకి సంబంధించి కేందప్రభుత్వం, విద్యాశాఖ వైఫల్యాలు ఒక్కొక్కటి బయటికి వచ్చాయి. తాజాగా టీచర్ నియమాక పరీక్షల పేపర్లు కూడా లీక్ కావడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి.

# విస్తరించిన రుతుపవనాలు

**మొదటిపేజీ తరువాయి..** రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వానలు దంచికొట్టనున్నాయని వాతావరణ అధికారులు వెల్లడించారు. ఇప్పటికే వాతావరణం మేఘావృతమై ఉండటంతో పలు ప్రాంతాల్లో వర్షాలు మొదలయ్యాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. ముఖ్యంగా ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో వానలు కురవనున్నాయి. వీటితో పాటు మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, కొత్తగూడెం, ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో కూడా భారీ వర్ష సూచన ఉంది. ఏపీలోని పలు ప్రాంతాల్లో కూడా వర్షాలు పడతాయని వాతావరణ శాఖ పేర్కొంది.వర్షాల నేపథ్యంలో బయటకు వెళ్లేవారు తగిన జాగ్రత్తలు పాటించాలి. భారీ వానల సమయాన చెట్ల కింద లేదా విద్యుత్ స్తంభాల దగ్గర నిలబడకూడదు. పిడుగులు పడే అవకాశం ఉన్నందున రైతులు, కూలీలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో నివసించేవారు అప్రమత్తంగా ఉండి, వాతావరణ అప్‌డేట్స్‌ను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి.

# మిడిల్ ఈస్ట్‌లో మరోసారి ఉద్రిక్తతలు

చెందిన అత్యంత కీలకమైన 'ఫిఫ్త్ ఫ్లీట్'పై ఈ దాడులు జరిగాయని ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ అధికారికంగా ప్రకటించింది. తమ దేశ భూభాగంలోని ఐదు వ్యూహాత్మక ప్రాంతాలపై అంతకుముందు రోజు అమెరికా జరిపిన దాడులకు ప్రతీకారంగానే ఈ చర్యలు తీసుకున్నట్లు ఇరాన్ స్పష్టం చేసింది.

ముగిసిన కాల్పుల విరమణ..

ఇరు దేశాల మధ్య దాడుల పరంపర వెనుక హోర్ముజ్ జలసంధి వివాదం ఉంది. అక్కడ ఓ చమురు ట్యాంకర్‌పై ఇరాన్ డ్రోన్ దాడికి పాల్పడటంతో అమెరికా ప్రతీకార చర్యలకు దిగింది. ఈ పరిణామాలతో ఇరు పక్షాల మధ్య జూన్ 17న కుదిరిన 60 రోజుల కాల్పుల విరమణ (జమ్ఘంవటఱతీవ) ఒప్పందం నెల కూడా గడవక ముందే పూర్తిగా నీరుగారిపోయింది. పశ్చిమాసియాలో శాంతి భద్రతల కోసం పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో ఈ ఒప్పందం కుదిరినప్పటికీ.. తాజా ప్రతిదాడులతో శాంతి ప్రయత్నాలకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ క్షిపణి దాడుల వల్ల అమెరికా సైనిక సిబ్బందికి ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని ప్రాథమిక నివేదికలు చెబుతున్నాయి. అయితే, బహ్రెయిన్‌లోని ఒక నివాస ప్రాంతంలో భవనం దెబ్బతినడంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.

"ఇరాన్ ఇక ఉనికిలో ఉండదు".. ట్రంప్ సంచలన హెచ్చరిక

ఈ దాడులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అత్యంత కఠినమైన స్వరంతో స్పందించారు. ఇరాన్ కనుక ఒప్పందాలను ఉల్లంఘిస్తూ, అమెరికా బలగాలను లక్ష్యంగా చేసుకుని దాడులు కొనసాగిస్తే.. భవిష్యత్తులో ఆ దేశం "ఇకపై భూమిపై ఉనికిలోనే ఉండదు" అంటూ తీవ్రస్థాయిలో హెచ్చరించారు.

మరోవైపు, తమ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడానికి సిద్ధంగా ఉన్నామని ఇరాన్ విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. అసలు అమెరికాయే మొదట ఒప్పంద నిబంధనలను ఉల్లంఘించిందని తిప్పికొట్టింది.

కువైట్, బహ్రెయిన్ ఆగ్రహం.. సంయమనం పాటించాలన్న అరబ్ దేశాలుతమ భూభాగాలపై ఇరాన్ దాడులు చేయడంపై కువైట్, బహ్రెయిన్ ప్రభుత్వాలు తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. ఇది తమ దేశ సార్వభౌమత్వాన్ని నేరుగా ఉల్లంఘించడమేనని మండిపడ్డాయి. కాగా, ఈ ఉద్రిక్తతలు మరింత పెరిగితే ప్రాంతీయ శాంతికి ముప్పు వాటిల్లుతుందని ఖతార్, యూఏఈ, జోర్డాన్ వంటి పొరుగు దేశాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఇరు దేశాలు తక్షణమే సంయమనం పాటించి చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశాయి.

## 'ఇడుపు కాయితం' పై ఆసక్తికర వ్యాఖ్యలు

తెలంగాణ యాస, సంస్కృతిపై జరుగుతున్న ప్రచారంపై టీఆర్ఎస్ నేత కల్వకుంట్ల కవిత మరోసారి తనదైన శైలిలో ఘాటుగా స్పందించారు. ఇటీవల సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారిన 'ఇడుపు కాయితం' అనే సినిమా టైటిల్‌ను ప్రస్తావిస్తూ ఆమె ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఉప్పల్‌లో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరైన కవిత.. తెలంగాణ భాషను అవహేళన చేసేలా జరుగుతున్న ట్రోలింగ్‌పై మండిపడ్డారు. ఆ పదం వెనుక ఉన్న అసలైన అర్థం తెలియాలంటే ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, సినీ నటుడు పవన్ కళ్యాణ్‌ను అడగాలంటూ ఎద్దేవా చేశారు. ప్రియదర్శి, నాగదుర్గ ప్రధాన పాత్రల్లో తెలంగాణ నేపథ్యంలో తెరకెక్కుతున్న 'ఇడుపు కాయితం' సినిమా టైటిల్‌పై గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వివాదం నడుస్తోంది. ముఖ్యంగా కొందరు ఆంధ్రా నెటిజన్లు ఈ పదాన్ని, తెలంగాణ యాసను తక్కువ చేసి మాట్లాడుతున్నారని కవిత ఆరోపించారు. రాష్ట్రంలో మళ్లీ తెలంగాణ ఉద్యమ కాలం నాటి పరిస్థితులు కనిపిస్తున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ అస్తిత్వంపై ఇలాంటి దాడులు జరుగుతున్నా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీతో పాటు సొంత పార్టీ బీఆర్ఎస్‌లోని కొందరు నాయకులు మౌనంగా ఉండటాన్ని ఆమె తీవ్రంగా తప్పుబట్టారు.

# ఇల్లందులో జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం

- కౌన్సిలర్లు కొర్లపాటి శివ కిరణ్, శనిగారపు శృతి పిలుపు
- ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు తప్పనిసరి

ఇల్లందు జూన్ 28 (జన సంఘర్షణ)

ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు తప్పనిసరి లక్ష్యమని, దీనిని సాధించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఇల్లందు 22వ వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని 22, 24 వార్డుల పరిధిలో నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో 24వ వార్డు కౌన్సిలర్ శనిగారపు శృతితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాల లోపు వయసు కలిగిన పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కల మందు వేయించాలని తల్లిదండ్రులను కోరారు. ఇప్పటికే రెగ్యులర్ ఇమ్యునైజేషన్‌లో భాగంగా చుక్కలు వేయించిన పిల్లలకు కూడా ఈ పల్స్ పోలియో రోజున అదనపు డోసు వేయడం పూర్తిగా సురక్షితమని వైద్య నిపుణులు సూచిస్తున్నారని వారు స్పష్టం చేశారు. ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకుండా 100% లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. పల్స్ పోలియో కార్యక్రమం కోసం రాష్ట్ర ప్రభుత్వం, వైద్య ఆరోగ్యశాఖ విస్తృత ఏర్పాట్లు చేసిందని ప్రజాప్రతినిధులు తెలిపారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రభుత్వ ఆసుపత్రులు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ప్రధాన కూడళ్లలో ప్రత్యేక పోలియో బూత్‌లు ఏర్పాటు చేశారని వివరించారు. వాహనాల్లో ప్రయాణించే చిన్నారుల కోసం మొబైల్ టీమ్‌లను కూడా నియమించినట్లు వెల్లడించారు. మొదటి రోజు ఏ కారణం చేతనైనా కేంద్రాలకు రాలేని చిన్నారుల కోసం, తదుపరి రెండు రోజుల పాటు ఆశా వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది ఇంటింటి సర్వే



నిర్వహించి చుక్కల మందు వేస్తారని కౌన్సిలర్లు తెలిపారు. పోలియో ఒకసారి వస్తే జీవితాంతం వైకల్యం తప్పదని, కేవలం రెండు చుక్కలతో దీనిని పూర్తిగా నివారించవచ్చని వారు తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు అజ్మీర సక్కుబాయి, ఆలేటి సంధ్య, ఆశా వర్కర్ చెడుపాక కరుణ, వైద్య సిబ్బంది, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని చిన్నారులకు విజయవంతంగా చుక్కల మందు వేయించారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్‌లు

- రెండు చుక్కలు.. జీవితాంతం రక్షణ
- ఆరోగ్యవంతమైన తెలంగాణే లక్ష్యం: రమేష్ బాబు, ధనసరి స్రవంతి

ఇల్లందు జూన్ 28 (జన సంఘర్షణ)

విజయలక్ష్మి నగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని విజయలక్ష్మి నగర్ సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు, తిలక్ నగర్ సర్పంచ్ ధనసరి స్రవంతిలు ముఖ్య అతిథులుగా హాజరై తమ చేతుల మీదుగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు రమేష్ బాబు, స్రవంతి మాట్లాడుతూ.. అప్పుడే పుట్టిన శిశువు నుండి 5 సంవత్సరాల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కల మందు వేయించాలని



తల్లిదండ్రులకు సూచించారు. పోలియో వ్యాధి నివారణకు పల్స్ పోలియో కార్యక్రమం ఎంతో కీలకమైనదని వారు స్పష్టం చేశారు. చిన్నారుల ఆరోగ్యవంతమైన జీవితం మరియు సురక్షిత భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు బాధ్యతగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఆరోగ్యవంతమైన గ్రామం – ఆరోగ్యవంతమైన తెలంగాణ లక్ష్యంగా గ్రామ ప్రజలందరూ ఈ పోలియో నిర్మూలన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. మొదటి రోజున ఏ కారణం చేతనైనా పోలియో కేంద్రాలకు రాలేకపోయిన వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సర్పంచ్‌లు తెలిపారు. రాబోయే రోజుల్లో మీ ఇంటి వద్దకే వచ్చే ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది ద్వారా అయినా మిగిలిపోయిన పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్‌లు, ఖాసీం, రేణుకలతో పాటు ఏఎన్ఎంలు సునీత, సమ్మక్క, లలిత, ఆశా కార్యకర్తలు కౌసల్య, మల్లేశ్వరి, లలిత, నాగమణి మరియు గ్రామస్తులు శ్రీకాంత్, రాజు, విజయ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ‘నా పోలింగ్ బూత్–నా బాధ్యత’గా పని చేయాలి

- హరిప్రియ నాయక్
- ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించిన బీఆర్ఎస్ నాయకులు
- 20వ వార్డులో ఓటర్ల గణన ఫారాల పంపిణీ

ఇల్లందు జూన్ 28 (జన సంఘర్షణ)

భారత ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఇల్లందు పట్టణంలోని 20వ వార్డు నందు ఓటర్ల గణన ఫారాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. “నా పోలింగ్ బూత్–నా బాధ్యత” అనే నినాదంతో అర్హులైన ఏ ఒక్క ఓటరు ఓటు కూడా ఓటర్ లిస్ట్ నుండి తప్పిపోకుండా చూడాలని ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు, నియోజకవర్గ ఇంచార్జ్ బాణోత్ హరిప్రియ నాయక్ పిలుపునిచ్చారు. పార్టీ అధినాయకత్వం ఆదేశాల ప్రకారం ప్రతి పోలింగ్ బూత్‌కు నియమించిన భారత రాష్ట్ర సమితి బూత్ లెవెల్ ఏజెంట్లు అందరూ కచ్చితంగా బీఎల్ఓలతో కలిసి బాధ్యతతో వ్యవహరించాలని హరిప్రియ నాయక్ సూచించారు. ప్రతి ఇంటికి వెళ్లి భారత ఓట్ల గణన ఫారాలను పంపిణీ చేయాలని ఆమె దిశా నిర్దేశం చేశారు. మాజీ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఈ రోజు 20వ వార్డు నందు బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఓటర్ల నమోదు, సవరణ ప్రక్రియను పరిశీలించారు. వార్డు పరిధిలోని ప్రతి ఒక్క ఓటరుకు తమ ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ 20వ వార్డు బూత్ లెవెల్ ఏజెంట్ కాసాని హరిప్రసాద్ యాదవ్, బీఎల్ఓ సూర్యనాగతో కలిసి నాయకులు వార్డులో ఇంటింటికి తిరిగారు. ప్రతి



ఒక్కరి ఓటు ఓటర్ లిస్టులో కచ్చితంగా ఉండే విధంగా చూసుకోవాలని కోరుతూ, వారికి భారత ఓట్ల గణన ఫారాలను స్వయంగా అందజేశారు. ఈ ఓటర్ల సవరణ, ఫారాల పంపిణీ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ యువజన విభాగ నాయకులు గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, మీర్జా భేగ్, నీలం రాజశేఖర్, ఎస్కే చాంద్ పాషా, నెమలి నిఖిల్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# హాస్టల్ వర్కర్లపై డిడి శ్రీలత కక్షసాధింపు చర్యలు మానుకోవాలి

- పీవైఎల్ రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ మోతిలాల్ హెచ్చరిక

ఇల్లందు జూన్ 28 (జన సంఘర్షణ)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్‌లో పనిచేస్తున్న వర్కర్లపై ఎస్సీ డిడి శ్రీలత కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, తక్షణమే ఆమె తన ప్రవర్తనను మార్చుకోవాలని ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ మోతిలాల్ డిమాండ్ చేశారు. ఇల్లందు పట్టణంలో పీవైఎల్ జిల్లా నాయకుడు జోగా కృష్ణ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ వర్కర్లకు 16 నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని, ఈ సమస్యను గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు విన్నవించినందుకు డిడి శ్రీలత వర్కర్లను వేధిస్తున్నారని మోతిలాల్ ఆరోపించారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కొంతమందిని ఉద్యోగాల నుండి తొలగించడం, రిలీవింగ్ ఆర్డర్స్ లేకుండా మగవారిని ఆడవారి హాస్టళ్లకు, ఆడవారిని



మగవారి హాస్టళ్లకు బదిలీ చేయడం అన్యాయమన్నారు. వాచ్‌మెన్‌లను స్వీపర్లుగా, స్వీపర్లను కుక్‌లుగా మారుస్తూ బెదిరింపులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. గత 10 సంవత్సరాలుగా కేవలం 10 వేల చాలీచాలని వేతనంతో బతుకుతున్న వర్కర్లను, నిబంధనలకు విరుద్ధంగా సుదూర ప్రాంతాలకు బదిలీ చేయడం వల్ల వారు రూమ్ రెంట్లు కట్టలేక, పిల్లలను చదివించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 16 నెలల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న డిడి శ్రీలతపై జిల్లా కలెక్టర్ మానవతా దృక్పథంతో స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమస్యలను త్వరగా పరిష్కరించని పక్షంలో పీవైఎల్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పివైఎల్ జిల్లా నాయకులు కోడెం రవి, తాటి రమేష్, సాధనపల్లి రవి, అటికం లాజర్, శేఖర్, కమాటం మాధవ్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ కొర్లపాటి శివకిరణ్‌కు ఘన సన్మానం

- టీయూడబ్ల్యూజే - ఐజేయు మహాసభల్లో సత్కారం
- పాత్రికేయుడిగా గెలవడం సంతోషకరం: జాగు వెంకటరత్నం


ఇల్లందు జూన్ 28 (జన సంఘర్షణ)



ఇటీవల జరిగిన ఇల్లందు మున్సిపల్ ఎన్నికల్లో 22వ వార్డు కౌన్సిలర్‌గా విజయం సాధించిన పాత్రికేయుడు కొర్లపాటి శివ కిరణ్‌ను ఆదివారం సుభాష్ నగర్‌లోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో ఘనంగా సన్మానించారు. టీయూడబ్ల్యూజే – ఐజేయు ఇల్లందు డివిజన్ మహాసభల సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు జాగు వెంకటరత్నం ఆయనకు శాలువా కప్పి, మెమెంటో అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ.. పాత్రికేయ వృత్తిలో కొనసాగుతూ, ప్రజా సమస్యలపై పూర్తి అవగాహనతో మున్సిపల్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా శివకిరణ్ గెలవడం ఎంతో సంతోషకరమన్నారు. నిత్యం ప్రజలు ఎదుర్కొనే సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రతినిధిగా నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఒకవేళ సమస్యలు పరిష్కారం కాని పక్షంలో, వాటిని పత్రికా ముఖంగా అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా చూడాలని కోరారు. ఈ మహాసభలు మరియు సన్మాన కార్యక్రమంలో పాత్రికేయులు జి.రమేష్, నాగచందు, కె.వి., గడ్డం వెంకటేశ్వర్లు, సుమంత్, పాషా తో పాటు నూతన డివిజన్ అధ్యక్షులు మాదాసు నర్సి, ప్రధాన కార్యదర్శి శ్రావణ్ రెడ్డి, కోశాధికారి నరేష్, వీరన్న, మహేందర్ రెడ్డి, ప్రశాంత్, కొత్త వెంకటేశ్వర్లు, సలీం, ఈనాడు రాజు, దేవి రెడ్డి, చారి, విజ్ఞాన్, పగడాల చందు తదితరులు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియను పరిశీలించిన తహసీల్దార్

చందూర్/జూన్ 28/(జన సంఘర్షణ)



చందూర్ మండలంలో పలు గ్రామాలలో కొనసాగుతున్న సర్ ప్రక్రియను ఆదివారం మండల తహశీల్దార్ వీర్ సింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేషన్ పత్రాల పంపిణీ ప్రక్రియను పరిశీలించి సంబంధిత సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. గ్రామస్తులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లు ప్రభాకర్, బాస్కర్, బిఎల్ఓ, జిపివో లు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి - రెండు చుక్కలు, మన పిల్లలను పక్షవాతం నుండి శాశ్వతంగా రక్షించవచ్చు

- పోలియో దినం.....

కోటగిరి/జూన్ 28/(జన సంఘర్షణ)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమంలో కోటగిరి మండల కేంద్రంలోని పోచారం కాలనీలో మాజీ కోటగిరి సర్పంచ్ స్వరూప ఈ కార్యక్రమంలో పాల్గొని ఐదు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆశా వర్కర్ అంగన్వాడి టీచర్ తదితరులు పాల్గొన్నారు.

# రుద్రూర్‌లో చిన్నారికి పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన గ్రామ ఇందూర్ సునీత సర్పంచ్ చంద్రశేఖర్

రుద్రూర్/జూన్ 28/(జన సంఘర్షణ)



ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఆదివారం నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమానికి ఊరువాడ పల్లె పట్టణంలో ఐదేళ్ల పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు మందు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నిజామాబాద్ జిల్లా మేజర్ గ్రామపంచాయతీ అయిన రుద్రూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ ఇందూరు సునీత చంద్రశేఖర్ చిన్నారికి చుక్కల మందు వేసి గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. పల్స్ పోలియో చుక్కలు ఐదేళ్ల లోపు ఉన్న ప్రతి ఒకరికి వేయించాలంటూ సర్పంచ్ సూచించారు. పల్స్ పోలియో వల్ల పిల్లలకు భవిష్యత్తులో ఆరోగ్యం పట్ల ఎలాంటి ఇబ్బందులు ఉండవని తల్లిదండ్రులు దీనిని గమనించి వేరే అపార్థాలు చేసుకోకుండా పల్స్ పోలియో చుక్కలను తమ పిల్లలకు వేసుకోవాలని సర్పంచ్ సునీత సూచించారు.

# పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ అరిగే ధర్మతేజ

బీర్కూర్, /జూన్ 28/(జన సంఘర్షణ)



మండల కేంద్రంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఐదేళ్ల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఆయన తల్లిదండ్రులకు సూచించారు. పోలియో నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, ప్రతి చిన్నారికి చుక్కలు వేయించడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
సోమవారం
29 జూన్ 2026

# పోలియో రహిత సమాజమే రోటరీ లక్ష్యం

- రైల్వేస్టేషన్‌లో ఘనంగా పోలియో చుక్కల పంపిణీ
- రోటరీ క్లబ్ ట్రెజరర్ శంతన్ రామరాజు ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు
- ఐదేళ్లలోపు పిల్లలకు రెండు చుక్కలతో జీవితకాల రక్షణ: వేమిశెట్టి కిషోర్ కుమార్

మహబూబాబాద్ జూన్ 28 (జన సంఘర్షణ)

పోలియో రహిత సమాజ నిర్మాణమే రోటరీ క్లబ్ ప్రధాన లక్ష్యమని మహబూబాబాద్ రోటరీ క్లబ్ అధ్యక్షులు వేమిశెట్టి కిషోర్ కుమార్ అన్నారు. జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం నాడు స్థానిక రైల్వేస్టేషన్‌లో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రయాణికుల చిన్నారుల కోసం ప్రత్యేకంగా పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో మహబూబాబాద్ రోటరీ క్లబ్ ట్రెజరర్ శంతన్ రామరాజు కీలక పాత్ర పోషించారు. రైల్వేస్టేషన్‌కు వచ్చే వివిధ ప్రాంతాల ప్రయాణికుల పిల్లలకు చుక్కల మందు అందేలా, వైద్య సిబ్బందితో కలిసి ఆయన ప్రత్యేక పర్యవేక్షణ చేసి ఏర్పాట్లను ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ఎంతోమంది పిల్లలకు రోటరీ అంతర్జాతీయ సంస్థ సౌజన్యంతో నిరంతరం పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడుతున్నాయని గుర్తుచేశారు. ఐదేళ్లలోపు పిల్లలకు రెండు పోలియో చుక్కలు వేయించడం ద్వారా వారికి జీవితకాలం పాటు బలమైన ఆరోగ్య రక్షణ కలుగుతుందన్నారు. ఈ పోలియో చుక్కల ద్వారా చిన్నారులలో రోగనిరోధక శక్తి గణనీయంగా పెరుగుతుందని, తద్వారా వారు ప్రాణాంతక వ్యాధుల బారి నుండి విముక్తి చెందుతారని ఆయన వివరించారు. సేవకు పర్యాయపదంగా నిలుస్తున్న మహబూబాబాద్ రోటరీ క్లబ్ ఎన్నో ప్రతిష్టాత్మక ప్రజాయుత కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించిందని కొనియాడారు. తమ సంస్థ ప్రపంచశాంతి, పర్యావరణ పరిరక్షణ, విద్య, వైద్యం తదితర సామాజిక అంశాలపై నిరంతరం స్ఫూర్తిదాయకంగా పనిచేస్తోందని తెలిపారు. సమాజంలోని వృద్ధులు, వికలాంగులు, మహిళల స్వయం ఉపాధే లక్ష్యంగా రోటరీ క్లబ్ తరపున




ఉన్నతమైన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో రోటరీ క్లబ్ వ్యవస్థాపకులు మాలె నాగేశ్వరరావు, డిస్ట్రిక్ట్ లీడర్లు వద్దుల సురేందర్ రెడ్డి, బిక్కి వెంకటేశ్వర్లతో పాటు ట్రెజరర్ శంతన్ రామరాజు, సీనియర్ రొటేరియన్లు బోనగిరి గిరిధర్ గుప్తా, ముల్లంగి మోహన్ రెడ్డి, వల్లాల రమేష్, స్థానిక వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

# చుక్కల మందుకు ...చక్కని స్పందన

- రాష్ట్ర వ్యాప్తంగా పల్స్ పోలియో విజయవంతం

పోతంగల్/జూన్ 28/(జన సంఘర్షణ)

ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన చుక్కల మందుకు చక్కని స్పందన కనిపించింది. గ్రామీణ ప్రాంత మొదలుకొని పట్టణాల వరకు ఐదు సంవత్సరాలు లోపు ఉన్న పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వైద్యులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గతంలో పల్స్ పోలియో చుక్కలు కార్యక్రమాలు లేక చాలా చట్ల పిల్లలకు కాళ్లు వంకర పోవడం, చేతులు వంకర పోవడం లాంటి వ్యాధులు సోకాయి. దీనిని దృష్టిలో పెట్టుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పల్స్ పోలియో కార్యక్రమాన్ని చేపట్టింది దీనివల్ల మంచి ఫలితాలు రావడంతో. దశాబ్దాల కాలంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ విజయవంతం సాగిస్తున్నారు. వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి ఐదేళ్ల పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేస్తున్నారు. బస్టాండ్లో పల్స్ పోలియో



కేంద్రాలను ఏర్పాటు చేశారు. రద్దీగా ఉండే ప్రాంతాల్లో ఈ పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసి పిల్లలకు చుక్కలు వేశారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం ఉదయం నుంచే ప్రారంభమైంది. వైద్యులు, సిబ్బంది చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చుక్కల మందుకు చక్కని స్పందన కనిపిస్తుంది. నిజామాబాద్ జిల్లా పొతంగల్ లో హాస్పిటల్లో పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం ఐదు సంవత్సరాలలో పిల్లలు అందరికీ పల్స్ పోలియో కార్యక్రమం నిండు నూరేళ్ల జీవితానికి రెండు చుక్కలు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని పోతంగల్ వైద్యాధికారి హలీం పోతంగల్ హాస్పిటల్ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం స్టార్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో పోతంగల్ గ్రామ ప్రజలు ఐదు సంవత్సరాల్లో పిల్లలందరికీ పల్స్ పోలియో ఉపయోగించుకునే విధంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పోలియో చుక్కల అవసరం పిల్లలకు చాలా ఉందని ఆయన సూచించారు. పల్స్ పోలియో వేయించడంలో పిల్లల జీవితంలో ఎటువంటి అంగవైకల్యం రాకుండా పోలియో చుక్కలు ఉపయోగపడతాయని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది, పొతంగల్ హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# 5 ఏళ్ల లోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి

- ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు.


ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 28(జన సంఘర్షణ)

మెదక్ నియోజకవర్గంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, 5 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న పిల్లలందరికీ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ.. "పిల్లల ఆరోగ్యమే మన భవిష్యత్తు. పోలియో మహమ్మారి నుండి మన పిల్లలను కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి. ఒక చిన్న నిర్లక్ష్యం పిల్లల జీవితాన్ని అంగవైకల్యం వైపు నెట్టేస్తుంది. అందుకే నియోజకవర్గంలో ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేసుకోకుండా మిగిలిపోకూడదు" అని స్పష్టం చేశారు.వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు ఇంటింటికీ తిరిగి పోలియో చుక్కలు వేస్తున్నారని, తల్లిదండ్రులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకరించాలని ఆయన కోరారు. బస్టాండ్, రైల్వే స్టేషన్, ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన ప్రత్యేక బూత్‌లలో కూడా చుక్కలు వేయించుకోవచ్చని తెలిపారు. వైద్యుడిగా నాకు పిల్లల ఆరోగ్యం విలువ తెలుసు. పోలియో రహిత సమాజమే మన లక్ష్యం. మెదక్ నియోజకవర్గాన్ని 100 శాతం పోలియో చుక్కలు వేసిన నియోజకవర్గంగా తీర్చిదిద్దుదాం" అని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.




## మైసమ్మ ఆలయంలో పూజలు నిర్వహించిన రామాయంపేట మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు


ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 28: (జన సంఘర్షణ)



మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు పవిత్రమైన మైసమ్మ అమ్మవారి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో రామాయంపేట పట్టణం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో జీవించాలని ప్రార్థించారు. అమ్మవారి దివ్య ఆశీస్సులు ప్రతి ఇంటిపై ఉండాలని, రామాయంపేట మరింత అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుందాం.

## మల్లన్న స్వామి ఆశీస్సులతో సమృద్ధిగా వర్షాలు కురవాలి

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిది, జూన్ 28 (జన సంఘర్షణ)



భక్తుల కొంగు బంగారంగా పూజలందుకుంటున్న మల్లన్న స్వామి ఆశీస్సులతో ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ మెదక్ పట్టణం, ఉమ్మడి మండలాల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు ఏరువాక పౌర్ణమి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన కొయ్యగట్టు మల్లన్న స్వామి మెదక్ మండలం మంబోజిపల్లి గ్రామ శివురులోని కొయ్యగట్టు మల్లన్న స్వామి దర్శనం కోసం భక్తులు తరలి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయం అభివృద్ధి చెందుతూ రైతుల కష్టానికి తగిన ఫలితం దక్కాలని, పాడిపంటలు సమృద్ధిగా పండిపడి ప్రజలంతా సుఖసంతోషాలతో, సుభిక్షంగా జీవించాలని మల్లన్న స్వామిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఏరువాక పౌర్ణమి రైతాంగానికి ఎంతో ముఖ్యమైన పండుగ అని, ఈ సందర్భంగా రైతులందరికీ శుభం కలగాలని, ప్రకృతి అనుకూలించి రాష్ట్రం సస్యశ్యామలం కావాలని ఆకాంక్షించారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకుడు లీల గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 28 (జన సంఘర్షణ)



మెదక్ జిల్లా హవేలీ ఘన్పూర్ మండల కేంద్రానికి చెందిన రాజ్యలక్ష్మి అనారోగ్య కారణంతో మరణించారు. ఇట్టి సమాచారాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు, లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్‌కి తెలియజేయగా వారి ఊరికి చేరుకొని కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పవన్, జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీకాంత్, నియోజకవర్గ అధ్యక్షుడు సాపరవి, రమేష్, కృష్ణ, లక్ష్మయ్య, శ్రీను, పుల్ సింగ్, మురళి, మధు, రవి, రావుజ్య, సురేష్, బాలకృష్ణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కాలనీలో ఎమ్మెల్యే సహకారంతో సమస్యలు పరిష్కారం

- మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్‌గౌడ్.
- జర్నలిస్ట్ కాలనీలో సీసీ రోడ్డు పనుల పరిశీలన.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 28(జన సంఘర్షణ)



ఎమ్మెల్యే సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ నరేష్‌గౌడ్ తెలిపారు. ఆదివారం పలువురు జర్నలిస్టులతో కలిసి మున్సిపల్ వైస్ చైర్మన్ సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ఇటీవల జర్నలిస్టుల కాలనిలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దీంతో ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన ఆయన, జర్నలిస్టుల సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల కాలనీలో మౌలిక సదుపాయాల కల్పన కు మున్సిపాలిటీ తరపున అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు శంకర్ దయాల్ చారి, కమాటి కష్ణ, సంగమేశ్వర్, ఊశయ్య, ఆంజనేయులు, ఫణిరాజ్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. జర్నలిస్టుల కాలనిలో సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్‌గౌడ్.

## పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 28 (జన సంఘర్షణ)



పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందించడం అందరి బాధ్యత అని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం శివంపేట మండలంలోని పిల్లుట్ల గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని అన్నారు. చిన్నారుల ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు రెండు పోలియో చుక్కలే రక్షణ కవచమని అన్నారు.జిల్లాలోని ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి పల్స్ పోలియో కార్యక్రమంలో తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించా లన్నారు. చిన్నారుల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం తల్లిదండ్రులందరూ బాధ్యతగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు. పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్ధన గ్రామంలో పోలియో చుక్కల కార్యక్రమం

- చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన సర్పంచ్ వినోద్ సతీష్.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 28 (జన సంఘర్షణ)





పోలియో రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా సర్ధన గ్రామంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వినోద్ సతీష్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వినోద్ సతీష్ మాట్లాడుతూ.. దేశం పూర్తిస్థాయిలో పోలియో రహితంగా ఉండాలంటే ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. పోలియో నిర్మూలనలో ప్రజలతో పాటు ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు సమిష్టిగా సహకరించాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు ఐదేళ్లలోపు పిల్లలను పోలియో కేంద్రాలకు తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయడం ద్వారా ఆరోగ్యవంతమైన, పోలియో రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో 10 వార్డు మెంబర్ రజిత భువనేశ్వర్ ఏ ఎన్ ఎం సుజాత ఆశా వర్కర్ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ కాంగ్రెస్ నాయకులు, వారి కుమారుని వివాహంలో పోదెం

◆ తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, జూన్ 28(జనసంఘర్షణ):



చర్ల మండలంలో పర్యటించిన తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్య సుబ్బంపేట గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు వాసం ముసలయ్య, కుమారుడి వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చర్ల మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు యలకం నరేంద్ర ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకుని, వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## పలు వార్డ్‌లో పోలియో చుక్కలు వేసిన మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 28(జన సంఘర్షణ)



మెదక్ రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోనీ మున్సిపల్ ఆఫీసులో, బస్టాండ్ , పలు వార్డులలో మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. చైర్మన్ మాట్లాడుతూ 0 నుండి 5 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న ప్రతి చిన్నారికి రెండు పోలియో చుక్కలు వేయిస్తే పిల్లల వ్యాధి నిరోధక శక్తిని పెంచడానికి ఎంతో సహాయపడుతుందని చెప్పారు. కావున ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని చెప్పారు. ఈ రోజు ఎవరైనా మిస్ అయితే రేపు, ఎల్లుండి మీ ఇంటి దగ్గరకు వస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలోకౌన్సిలర్స్,గజవాడ నాగరాజు, బైరం స్వప్న కుమార్, దేవుని రంజిత్, గూగులోట్ రవి, డి సి సి ఉపాధ్యక్షులు చింతల యాదగిరి, డి సి సి కార్యదర్శి పొచమ్మల గణేష్, మాజీ పట్టణ అధ్యక్షుడు దాకి స్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బైరాఖి కుమార్, బొర్రా అనిల్, గావు భాస్కర్,ఒడ్డి స్వామి, అసద్ రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు విరాట్, సుధీర్,గణేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## తన ఇంటిపై కేసు అయిందని పదివేల రూపాయలు పోలీసుల పేరు చెప్పి వసూలు చేశారు

బోధన్/ జూన్ 28/(జన సంఘర్షణ)



తన ఇంటి పై కేసు అయిందని పోలీసులపేరు చెప్పి పదివేల రూపాయలు వసూలు చేశారని ఓ బాధితుడు తన గోడను ఇలా విన్నవించాడు. బోధన్ పట్టణంలో ఓ వ్యక్తి తన ఇల్లు విషయంలో కొంతమంది తన ఇంటిపై కేసు అయిందని పదివేల రూపాయలు పోలీసుల పేరు చెప్పి వసూలు చేశారని, ఈ విషయమై బోధన్ పోలీస్ స్టేషన్ లో కూడా ఫిర్యాదు చేశానని ఓ బాధితుడు తన గోడును ఇలా విన్నవించాడు. ఏది ఏమైనా బోధన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కొంతమంది, కేసులపేరుతో బోధన్ టౌన్ పోలీస్ స్టేషన్కు వస్తే వారిని ఏరవేసి అనగా ఇరుపాటిల వారికి పోలీసులపేరు చెప్పి సెటిల్మెంట్ల పేరుతో ఇరు వర్గాల నుంచి భారీగా అనేగా పదివేల నుంచి అనగా 5000 రూపాయల నుంచి ఆపై డబ్బులు బాగానే వసూలు చేస్తూ పోలీసులకు నింద వచ్చే విధంగా చేస్తున్నారని అయితే పోలీసులపేరు చెబుతున్నారు. అంటే దీంట్లో అంతర్యం ఏముంది అనే అనుమానాలు కూడా కొంతమంది వ్యక్తం చేస్తున్నారు ఏది ఏమైనా పోలీసులు సక్రమంగా డ్యూటీ నిర్వహిస్తున్నప్పటికీ పోలీసుల పేరు చెప్పి కొంతమంది బ్రోకర్లు భారీగానే ఇరు వర్గాల నుంచి సెటిల్మెంట్ల పేరుతో వసూలు చేస్తున్నారని ఈ పరంపర అనేక రోజుల నుంచి కొనసాగుతుందని దీనిపై బోధన్ పోలీసులు దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. సెటిల్మెంట్ల పేరుతో పోలీసులకు నింద వచ్చే విధంగా చేస్తున్న వారిపై నిఘా పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## కుటుంబ సమేతంగా ఏడుపాయల వనదుర్గామాతను దర్శించుకున్న మెదక్ జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 28(జన సంఘర్షణ)



ఆదివారం మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, కుటుంబ సమేతంగా మెదక్ జిల్లా నాగసానిపల్లి సమీపంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల శ్రీ వనదుర్గామాత ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మెదక్ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, మెదక్ జిల్లా శాంతిభద్రతలు మరింత బలోపేతం కావాలని ప్రార్థించారు.ఆలయ అర్చకులు ఎస్పీ దంపతులకు వేద ఆశీర్వచనం అందించి, అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# సింగరేణి మండలంలో బానోత్ మనీషా లక్ష్మి మదన్ లాల్ విస్తృత పర్యటన

◆ బాధిత కుటుంబాలకు భరోసా.. "ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా" అంటూ ధైర్యం

సింగరేణి, ప్రతినిధి:(జన సంఘర్షణ)



బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు బానోత్ మనీషా లక్ష్మి మదన్ లాల్ ఆదివారం సింగరేణి మండలంలోని పేరేపల్లి, పొలంపల్లి, భాగ్యనగర్ తండా, అలియా తండా గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఇటీవల కుటుంబ సభ్యులను కోల్పోయిన పలు కుటుంబాలను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పర్యటనలో భాగంగా గ్రామాల్లో ప్రజల సమస్యలు, బాగోగులను అడిగి తెలుసుకున్న ఆమె, కష్టకాలంలో ఎవరూ అధైర్యపడవద్దని, తాను ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. పేరేపల్లి గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ బుడిగం ప్రభాకర్ సోదరుడు, మెడికల్ షాప్ నిర్వాహకుడు బుడిగం శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందగా, వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొని కుటుంబ సభ్యులను ఓదార్చారు. పొలంపల్లి గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు ఈసల రాజు అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి ధైర్యం చెప్పారు. భాగ్యనగర్ తండాలో బీఆర్ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు కేలత్ బావసింగ్ మృతికి సంతాపం తెలియజేస్తూ వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే ఇటీవల మృతి చెందిన జె. అంకిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం గుగులోత్ చంప దిశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి నివాళులర్పించారు. అలియా తండాలో ధారావత్ హరిసింగ్ దిశదిన కర్మ కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన వాంకోడోత్ నగేష్ కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ పర్యటనలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులకు సుప్రీం కోర్ట్ గుడ్ న్యూస్..

నిజామాబాద్ బ్యూరో /జూన్ 28/(జన సంఘర్షణ)



పెన్ను పట్టిన, వీడియో కెమెరా పట్టి తమ విధులు రోజు వారి వార్త, న్యూస్ ప్రసారాలు నిర్వహిస్తున్నా వారందరు జర్నలిస్ట్ లిస్టులే.! సుప్రీం కోర్ట్.. ఇకపై కావాలనే కక్ష్య తో రాజకీయ నాయకులు, అక్రమ సంపాదన దందాలు చేసే వారు, వివిధ ప్రభుత్వ శాఖల్లో అవినీతి అక్రమాలకు పాల్పడే వాళ్ళ బాగోతలపై నిజాలను నిర్భయంగా వార్త రాసిన, న్యూస్ ప్రసారాలు చేసిన జర్నలిస్ట్ లపై అక్రమ కేసులు చెల్లనేరావు:సుప్రీం కోర్ట్..శాటిలైట్ ఛానెల్స్, యూట్యూబ్ న్యూస్ ఛానెల్స్, ప్రింట్ మీడియా సంస్థల్లో పని చేసే జర్నలిస్ట్లు ఆయా సంఘాల్లో సభ్యత్వం ఉన్న వారు అక్రమ కేసుల లేక నిజ నిరూపణ కేసుల అనేది ఆయా సంఘాల ద్వారా పరిష్కారం కొరకు 7రోజుల్లో నిర్ణయం తీసుకున్నే హక్కులు జర్నలిస్ట్ సంఘాలకే ఉంటుందని, వాళ్ళను కాదని అక్రమ కేసులు పెట్టిన వాళ్ళపై, అట్టి పోలీస్‌లపై వేట తప్పదు.సుప్రీం కోర్ట్.. వెల్లడి.

## జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కుమార్తెలకు పోలియో చుక్కలు

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 28 (జన సంఘర్షణ)



జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ దంపతులుతన 10 నెలల ఏకాంషి, అద్విత, కుమార్తెలకు క్యాంపు కార్యాలయంలో పల్స్ పోలియో 0.5 కార్యక్రమంలో పోలియో చుక్కలు వేయించారు. జిల్లాలో 5 ఏళ్ల లోపు వయస్సు గల పిల్లలు ఎవరూ వదలకుండా పోలియో చుక్కలు వేయించడమే మన లక్ష్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నవ్య, ఏఎన్ఎం రాణి తదితరులు పాల్గొన్నారు.

# సేవే లక్ష్యం - సేవే మార్గం దిశగా డాక్టర్ బాధావత్ రవి విస్తృత పర్యటన

◆ నానూనగర్ తండా నుంచి పోలంపల్లి వరకు ప్రజల సమస్యలపై ఆరా

కారేపల్లి ప్రతినిధి:(జన సంఘర్షణ )



కారేపల్లి, జూన్ 28:మిషన్ వాక్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ బాధావత్ రవి ఆదివారం కారేపల్లి మండలంలోని నానూనగర్ తండా, గుంపు, భాగ్యనగర్ తండా, ఉసిరికాయలపల్లి గేట్, పోలంపల్లి గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకొని స్థానిక పరిస్థితులపై ఆరా తీశారు. ప్రజలతో మమేకమవుతూ విద్య, వైద్య సదుపాయాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై చర్చించారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన చర్యలపై ప్రజల అభిప్రాయాలను సేకరించారు. అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అవసరమైన వారికి వైద్య సహాయం అందించేందుకు మిషన్ వాక్ ఫౌండేషన్ తరపున ఎల్లప్పుడూ కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సేవే తన ధ్యేయమని, గ్రామీణ ప్రాంత ప్రజలకు అవసరమైన సేవలను మరింత చేరువ చేసేందుకు నిరంతరం పనిచేస్తానని డాక్టర్ బాధావత్ రవి తెలిపారు. ఆయన పర్యటనకు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు ఘన స్వాగతం పలికి తమ సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఫౌండేషన్ సభ్యులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి ఐదేళ్ల లోపు చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి

◆ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.
◆ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 28(జన సంఘర్షణ)



ప్రతి ఐదేళ్ల లోపు చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. జాతీయ ఆరోగ్య మిషన్ కింద పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం, మెదక్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్య అతిథిగా హాజరై, ప్రారంభించారు. ఈ సందర్భంగా 0 నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు స్వయంగా కలెక్టర్ పోలియో చుక్కలు వేశారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పోలియో రహిత సమాజ నిర్మాణంలో పల్స్ పోలియో కార్యక్రమం అత్యంత కీలకమైందన్నారు. ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రతి కుటుంబం తమ చిన్నారులను సమీపంలోని పోలియో కేంద్రాలకు తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఏ ఒక్క చిన్నారి కూడా ఈ కార్యక్రమానికి దూరం కాకుండా అధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పోలియో చుక్కలు చిన్నారుల ఆరోగ్య రక్షణకు సురక్షితమైనవి, అత్యంత ప్రభావవంతమైనవని తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన అన్ని పోలియో కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కేంద్రాలకు రాలేని చిన్నారులకు ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేసేలా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతి చిన్నారి పోలియో చుక్కలు తీసుకునే వరకు అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ గణేశ్వర్, మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ ఇతర సంబంధిత వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# ర్యాలమడుగులో పోలియో కార్యక్రమం విజయవంతం

ఉమ్మడి మెదక్ జిల్లా ఉమ్మడి జూన్ 28 (జన సంఘర్షణ)



మెదక్ మండలం ర్యాలమడుగు గ్రామ పంచాయతీలో నిర్వహించిన జాతీయ పోలియో చుక్కల కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ రవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి, తల్లిదండ్రులకు పోలియో నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆరోగ్య శాఖ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత భారతదేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సర్పంచ్ పిలుపునిచ్చారు.

జన సంఘర్షణ
సోమవారం
29 జూన్ 2026

# మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి

- చర్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘన నివాళులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,చర్ల మండలం, జూన్ 28(జనసంఘర్షణ):**
భారతరత్న, మాజీ ప్రధానమంత్రి పాములపర్తి వెంకట నరసింహారావు జయంతి సందర్భంగా చర్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు చీమలమర్రి మురళికృష్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండెపూడి భాస్కర్ రావు, లంక రాజు, సత్తిబాబు, వాసు, రాయుడు పాల్గొని పీవీ నరసింహారావు సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..సరికొత్త ఆర్థిక విధానాలతో భారత ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపిరి పోసి, ప్రపంచీకరణ నేపథ్యంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టి దేశ అభివృద్ధికి సరికొత్త దిశానిర్దేశం చేసిన దార్శనికుడు పీవీ నరసింహారావని పేర్కొన్నారు. బహుభాషా కోవిదుడు, గొప్ప రాజనీతిజ్ఞుడు, సాహితీవేత్త,బహు భాష కోవిధుడు, నిరాడంబర ప్రజానాయకుడు, తెలంగాణ ముద్దుబిడ్డగా భారత చరిత్రలో ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఆయన జయంతి సందర్భంగా వారి విశిష్ట సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పిస్తున్నామని, పీవీ నరసింహారావు ఆశయాలు, ఆదర్శాలు భావితరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు

- 5 ఏళ్ల లోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరి.
- బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వంత్ కుమార్.

**హైదరాబాద్ సిటీ,కూకట్ పల్లి ప్రతినిధి అంజిబాబు, జూన్ 28 (జన సంఘర్షణ):**



శేర్లింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వంత్ కుమార్ బుధవారం రోజు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 0-5 ఏళ్ల లోపు పిల్లలందరికీ ఈ రెండు చుక్కలు వేయించాలి. పోలియో రహిత సమాజం మనందరి బాధ్యత. తల్లిదండ్రులు వెంటనే దగ్గరలోని బూత్‌కు వచ్చి చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు.వారు వైద్య సిబ్బంది, ఆశా వర్కర్ల సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ భాగ్యలక్ష్మి, నాయకులు రమేష్, రాజేందర్, భద్రయ్య రామచందర్, సాయి, స్థానిక నాయకులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# టాక్లి లో పిడుగు పడి రెండు గేదెలు మృతి



**పోతంగల్ /జూన్ 28/ :**
పోతంగల్ మండలం టాక్లీ గ్రామంలో ఆదివారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఇదే సమయంలో ఉరుములు మెరుపులతో పాటు పిడుగు పడడంతో రెండు గేదెలు మృతి చెందినట్లు బాధితుడు చిక్లే ప్రకాష్ రావు తెలిపారు. ఆదివారం సాయంత్రం టాక్లి గ్రామంలో చిక్లే ప్రకాష్ రావు ఇంటి సమీపంలో అతనికి చెందిన రెండు గేదెలు కట్టేసి ఉన్నాయి. సాయంత్రం సమయంలో ఉరుములు మెరుపులతో పాటు ఒక్కసారిగా పిడుగు పడడంతో రెండు గేదెలు అక్కడిక్కడే మృతి చెందాయని బాధితుడు వాపోయాడు. రెండు గేదెలు కూడా నిండు చూడి ఉన్నాయని ఒక్కో గేదె ధర రూ.150వేలకు పైగా ఉంటుందనీ సుమారు రెండు గేదెలు కలిపి రూ3. లక్షలు ఉంటుందని బాధిత కుటుంబం ఆవేదన వ్యక్తం చేసింది. పిడుగుపాటుకు జరిగిన నష్టంకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు కోరారు.

# భాజపా కార్యాలయం 24 గంటలపాటు కార్యకర్తలకు అందుబాటులో వుంటుంది

- మెదక్‌లో బిజెపి జిల్లా కార్యాలయం ప్రారంభం.
- ముఖ్య అతిథిగా హాజరైన మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు.

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 28 (జన సంఘర్షణ)**
బీజేపీ పార్టీ కార్యాలయం కార్యకర్తలకు నాయకులకు ప్రజలకు ప్రతీ రోజు 24/7 అందుబాటులో వుంటూదని ఎంపీ రఘునందన్ రావు అన్నారు. మెదక్ జిల్లా కేంద్రం లోని రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబియా పర్చవాల్ గావ్ ప్రారంభించారు.అందులో భాగంగా మెదక్ బీజేపీ కార్యాలయం ప్రారంభం ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఎంపి రఘునందన్ రావు ముందుగా కార్యాలయం వద్ద బీజేపీ జెండా ఎగురు వేశారు.ఎంపీ మాట్లాడుతా బీజేపీ కార్యాలయం ప్రజలకు నాయకులు కార్యకర్తలుకు అందుబాటులో వుండాలని జిల్లా నుండి ఎక్కడి నుండి కార్యకర్తలు వచ్చిన వారికి సహాయం ఇవ్వాలని తెలిపారు. తెలంగాణలో బీజేపీ పార్టీ గెలవాలిరాష్ట్రములో రెండు పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు.





మెదక్ లో బీజేపీ పార్టీ గెలువాలి. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వాల్లాస్ మల్లేష్ గౌడ్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగి రాములు, నిజాంపేట మాజీ జెడ్పిటిసి సభ్యుడు పంజాబ్ జయ కుమార్, మెదక్ జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, నందరెడ్డి, తాళ్లపల్లి రాజాశేఖర్ బైద్ల సత్యనారాయణ, మెదక్ పట్టణ అధ్యక్షుడు నాయని ప్రసాద్, రజింత్ రెడ్డి, అక్కన్నపేట గ్రామ సర్పంచ్ బక్కయ్య గారి యాదగిరి, లక్ష్మాపూర్ సర్పంచ్ నవీన్ గౌడ్, దంతపల్లి సర్పంచ్ మస్కూరి బాలరాజు, కవిత రెడ్డి, మల్లిక, శివ మెదక్ జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మత్తుపదార్థాలకు యువత దూరంగా ఉండాలి

- జనసేన నాయకులు: ప్రేమ కుమార్.

**హైదరాబాద్ సిటీ, కూకట్పల్లి ప్రతినిధి అంజిబాబు, జూన్ 28, (జన సంఘర్షణ):**
కూకట్ పల్లి నియోజకవర్గం,కేపి.హెచ్.బి కాలనీ లోని రోడ్డు నెంబర్ 1లోని గాంధీ విగ్రహం వద్ద ఛత్రపతి ధర్మ రక్షణ సేవ అధ్యకులు కర్రా వేణు గోపాల్ ఆధ్వర్యంలో మత్తుపదార్థాలకు యువత దూరంగా ఉండాలని అవగాహన (సే నోటు డ్రగ్స్) ర్యాలీ కేపి.హెచ్.బి కాలనీ రోడ్డు నంబర్ 5 వరకు యువతతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కంటెస్ట్ అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ హాజరై ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండటంతో పాటు వాటిని అరికట్టడంలో ముందుకు రావాలని, దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉంటుందని సూచించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం సైతం మొదటగా వీటిని సమూలంగా నిర్మూలించి ముందుకు సాగాలని, మత్తు పదార్థాలు విక్రయించే వారిని కఠినంగా శిక్షించి తగిన చర్యలు చేపట్టిన తర్వాతే మిగతా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. తల్లి తండ్రులు తమ పిల్లలను మత్తు




పదార్థాలకు దూరంగా ఉంచడంలో వారి బాధ్యత కూడా ఉంటుందని తెలిపారు. అనంతరం యోగేష్ ప్రభు, డాక్టర్ రామ్ సింగ్, డాక్టర్ మదన్మోహన్, డాక్టర్ రమేష్, నాగేశ్వర్ గుప్తా జి. ప్రసాద్, అనిత గాలి ఈ కార్యక్రమానికి వచ్చి యువతకు మార్గ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, మండలి అనిల్, రణదీప్, ప్రసాద్ నాయుడు, ప్రవీణ్ ఇతర పార్టీ నాయకులు దీపక్ చౌదరి, హరిబాబు, శ్రావణ్ బత్తుల, కాలని వాసులు యువత తదితరులు పాల్గొన్నారు.

# అందాపూర్: నిండు జీవితానికి రెండు చుక్కలు

**బోధన్ అందాపూర్/జూన్ 28/(జన సంఘర్షణ)**





అందాపూర్ పల్లె దవాఖాన పల్స్ పోలియో ఆదివారం సందర్భంగా కాలనీలోని చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. బోధన్ లక్ష్మి మాట్లాడుతూ.. అప్పుడే పుట్టిన పసికందు నుండి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయడం వలన పోలియో వ్యాధి రాకుండా అరికట్టవచ్చుని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ బోధన్ లక్ష్మి, ఆశా వర్కర్స్ స్వరూప, శోభ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి బ్యూరో./జూన్ 28/(జన సంఘర్షణ)**



జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహించిన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.కలెక్టర్ మాట్లాడుతూ.. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, ఒక్క చిన్నారి కూడా ఈ కార్యక్రమానికి దూరం కాకుండా చూడాలని తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాలు, మొబైల్ బృందాల సేవలను సద్వినియోగం చేసుకొని అర్హులైన చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎం హెచ్ఓ మున్సిపల్ ఛైర్పర్సన్ ఉమారాణి, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే డాక్టర్ రోహిత్ రావు చిత్రపటానికి పాలాభిషేకం

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 28 (జన సంఘర్షణ)**



మెదక్ జిల్లా హవెలి ఘనపూర్ మండలంలో ఎమ్మార్వో కార్యాలయం మంజూరు చేసినందుకు హవేలీ ఘన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడారం కిరణ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిత్రపటానికి కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పరశురాం గౌడ్, సర్పంచ్‌లు శశికాంత్ పోశెట్టి, రాములు, నాగరాజు శశికాంత్ రెడ్డి పార్టీ నాయకులు, నోముల శ్రీకాంత్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ హవెలి ఘనపూర్ మండల అధ్యక్షులు గుడారం కిరణ్ గౌడ్ మాట్లాడుతు ప్రజల నాయకులు నిరంతరం ప్రజల కోసం పరితపించే ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సౌకర్యార్థం నిరంతరం శ్రమిస్తున్న ఎమ్మెల్యే రోహిత్ రావు మండల ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఎమ్మార్వో కార్యాలయం ముందు ఏర్పాటుతో స్థానిక ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువవుతాయని హర్షం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు:పరశురాం గౌడ్ (జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు)సర్పంచ్‌లు శశికాంత్, పోశెట్టి, రాములు, నాగరాజు, శశికాంత్ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు,అభిమానులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్.

**హైదరాబాద్ సిటీ, శేరిలింగంపల్లి ప్రతినిధి అంజిబాబు, జూన్ 28, (జన సంఘర్షణ):**



శేరిలింగంపల్లి నియోజకవర్గం అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ప్రభుత్వ హాస్పిటల్ లో నిర్వహిస్తున్న పోలియో చుక్కల కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై పిల్లలకు అందిస్తున్న పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ తల్లి తండ్రులందరు బాధ్యతగా తీసుకుని ఐదు ఏళ్ల వయస్సు లోపు ఉన్న పిల్లలకు విధిగా పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. పోలియో వ్యాధికి టీకా తప్ప మరోక పరిష్కరం లేదు కాబట్టి పిల్లల ఆరోగ్యం విషయంలో అశ్రద్ద వహించకుండా తప్పనిసరిగా పోలియో డ్రాప్స్ వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శశిధర్ పట్వారీ, బోయ కిషన్, జి.రవి, మారెళ్ళ శ్రీనివాస్, మహేష్, రవీందర్, కటికరవి, డా.మౌనిక, సుజిలీలా, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి రూరల్ జిల్లా ప్రారంభోత్సవ కార్యక్రమం

- వర్చువల్ గా తొమ్మిది జిల్లాల భారతీయ జనతా పార్టీ కార్యాలయాల ప్రారంభోత్సవ కార్యక్రమాలు.
- పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్.

హైదరాబాద్ సిటీ, శేరిలింగంపల్లి ప్రతినిధి అంజిబాబు, జూన్ 28, (జన సంఘర్షణ):
తెలంగాణలో పార్టీ బలోపేతానికి, కాషాయ జెండా ఎగరవేయడానికి కేంద్ర నాయకత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది అనడానికి మా జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ 3 రోజుల పర్యటనే నిదర్శనం అని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి రంగారెడ్డి రూరల్ జిల్లా ప్రారంభోత్సవ కార్యక్రమం వర్చువల్ గా తొమ్మిది జిల్లాల భారతీయ జనతా పార్టీ కార్యాలయాల ప్రారంభోత్సవ కార్యక్రమాలలో తెలంగాణ బీజేపీలో నూతనోత్సాహం నింపేందుకు తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బూత్ అధ్యక్షులు ,బి.ఎల్. ఏ 2 ల విజయ సంకల్ప సమ్మేళన కార్యక్రమాలలో బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్, రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు, కేంద్ర మంత్రి బండి సంజయ్, పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, శాసన సభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఇతర బీజేపీ నాయకులతో కలిసి పాల్గొని, ఈ సందర్భంగా బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ సత్కరించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ లో పార్టీ బలోపేతానికి, కాషాయ జెండా ఎగరవేయడానికి కేంద్ర నాయకత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది అనడానికి మా జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ 3 రోజుల పర్యటనే నిదర్శనమన్నారు, హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ,29 వ తారీకు న వరంగల్ లో బూత్ అధ్యక్షుల సమ్మేళనం , ఘట్కేసర్ లో రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఇలా తెలంగాణలో పార్టీ బలోపేతానికి బలమైన కార్యాచరణ , ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని అన్నారు, బీజేపీకి బూత్ అధ్యక్షుడే పార్టీ వెన్నెముక అని, ప్రతి బూత్ అధ్యక్షుడు వారి బూత్ లో గెలిస్తే బస్తీ, కాలనీ, డివిజన్ నియోజకవర్గం ఇలా తెలంగాణ లో బీజేపీ గెలిచినట్లేనన్నారు,కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ పూర్తిగా అమలకాలేదని, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇవ్వలేదని, అరకొర ఉద్యోగాలతో నిరుద్యోగులను ముంచుతున్నారని, విద్యార్థులకు విద్యా భరోసా కార్డు రాలేదని,.ఉన్న ప్రభుత్వ పాఠశాలు బాగు చేయకుండా ఒక్క మోడల్ స్కూల్ కట్టి ఒకటే బాకాలు కొడుతుర్రు అని,ఈ పోరాటాల గడ్డ మీద ఉద్యమ కారులకు అన్యాయమే మిగిలిందని,రైతుల సమస్యలు తీరలేదని, మహిళలకు 2500 ,పెళ్లి కి లక్ష, తులం బంగారం ఇవ్వలేదని,కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు, హామీలు పూర్తి స్థాయిలో ఏది అమలుకాలేదన్నారు,



ప్రజలు ఇక మీ మాయ మాటలు నమ్మే పరిస్తితుల్లో లేరని, ఫలితాలు కోసం ఎదురు చూస్తున్నారన్నారు, ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో మన దేశం ప్రపంచంలో గౌరవాన్ని పెంచుకుందని, అభివృద్ధి, పారదర్శకత, సంక్షేమం కలిపి చేయగలరని బీజేపీ నిరూపించిందన్నారు, తెలంగాణలో కూడా అదే మార్పు రావాలి ప్రతి బూత్‌లో బీజేపీ జెండా ఎగరాలని, ప్రతి ఇంటికి వెళ్ళి కేంద్ర ప్రభుత్వ పథకాలు వివరిస్తూ, ప్రజల సమస్యల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు,మన జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ నాయకత్వంలో తెలంగాణలో కాషాయ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, డివిజన్ నాయకులు, పదాధికారులు, వివిధ మోర్చల నాయకులు, పదాధికారులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఒకే కేసులో సీఐ, ఎస్సైపై వేటు..

- సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ
- రోజు రోజు పోలీస్ శాఖలో పోలీసు సిబ్బందిలో మామూలు మితిమీరి పోతున్నాయని ప్రజలకు గుసగుసలు వినిపిస్తున్నాయి..
- పోలీసులపై వేటు తప్పడం లేదు..
- చట్టం ఎవరి చుట్టం కాదు అందరికీ ఒకేలాగా పనిచేస్తుంది టైం వచ్చినప్పుడు దాని అంతకు అదే బయటపడుతుంది..
- టైం వెయిట్ చేయు మిత్రమా..

వరంగల్/జూన్ 28/(జన సంఘర్షణ)
జనగామ జిల్లాలో ఒకే కేసుకు సంబంధించి ఇద్దరు పోలీసు అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదివారం సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. నర్మెట సీఐ అబ్బయ్యతో పాటు ప్రస్తుతం ఏఆర్‌కు అటాచ్‌లో ఉన్న ఎస్సై షేక్ హమీద్‌ను సస్పెండ్ చేశారు. అధికారిక సమాచారం ప్రకారం, షేక్ హమీద్ బచ్చన్నపేట పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సమయంలో నమోదైన ఒక కేసు వ్యవహారంలో సీఐ, ఎస్సైలు అక్రమాలకు పాల్పడ్డారంటూ ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదులపై సమగ్ర విచారణ నిర్వహించిన అనంతరం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శాఖాపరమైన చర్యలకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది.పోచన్నపేట గ్రామానికి సంబంధించిన ఒక కేసు విషయంలోనే ఈ ఇద్దరు అధికారులపై సస్పెన్షన్ వేటు పడినట్లు పోలీసు వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఒకే కేసులో సీఐ, ఎస్సై ఇద్దరిపై ఒకేసారి సస్పెన్షన్ చర్యలు




తీసుకోవడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. అయితే, ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీసు శాఖ అధికారికంగా వెల్లడించాల్సి ఉంది

# ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

- పాల్గొన్న మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్.

హైదరాబాద్ సిటీ, శేరిలింగంపల్లి ప్రతినిధి అంజిబాబు, జూన్ 28, (జన సంఘర్షణ):
శంషిగూడ,హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హెచ్.యం.టి శాతవాహన నగర్ కాలనీ లోని కమ్యూనిటీ హాల్ హెచ్.యం.టి శాతవాహన నగర్ సంక్షేమ సంఘము వారి ఆధ్వర్యంలో హోలిస్టిక్ హాస్పిటల్, ఏషియన్ ఇనిస్ట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ ఉ యూరాలాజీ, రీ వైటల్ డెంటల్ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించినారు.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ.. హెచ్.యం.టి శాతవాహన నగర్ సంక్షేమ సంఘము వారి ఆధ్వర్యంలో హోలిస్టిక్ హాస్పిటల్, ఏషియన్ ఇనిస్ట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ ఉ యూరాలాజీ, రీ వైటల్ డెంటల్ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం చాలా అభినదనియం అని, నాలుగు ఆసుపత్రులతో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయం అని, కాలనీ వాసులకు చక్కటి వేదిక అని ,అన్ని రకాల పరీక్షలకు చేసుకోవడానికి అవకాశం కల్పించడం జరిగినది. ఇక్కడి పరిసర ప్రాంత పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని,రోజువారి జీవనశైలిలో ప్రజలు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని, దీనిని నివారించేందుకు వైద్య శిబిరం ఎంతగానో తోడ్పడుతుందని గాంధీ తెలియచేశారు. ఇందులో



భాగంగా.స్పెషలిస్ట్ మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగినది అని, 2డి ఈకో ,క్యాన్సర్ స్క్రీనింగ్, ఈ సి.జి,జనరల్ మెడిసిన్ సంబంధించిన వైద్యులు ,స్త్రీల వైద్యులు , చిన్న పిల్లల వైద్యులు,ఎముకలకు సంబంధించిన వైద్యులు, చర్మ వైద్యులు, నేత్ర వైద్యులు, దంత వైద్యులు న్యూ రాలజిస్ట్, ఈఎన్ టి వైద్యులు పాల్గొని ఉచిత వైద్య పరిక్షలతో పాటు మందులు కూడా ఉచితంగా అందించడం అభినందనీయం అని,ఆరోగ్యమే శ్రీరామ రక్ష అని,ముందస్తుగా అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో ముఖ్యమని,గాంధీ డాక్టర్లను శాలువతో సన్మానించడం జరిగినది. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో 18 రకాల రక్త పరీక్షలు, బీపీ, షుగర్, గైనకలజీ, ఆర్థో,ఈసీజీ, ఈయన్ టీ, దంత పరీక్షలు, కంటి పరీక్షలు, ఎక్సరే అర్హులైన వారికి ఉచిత కళ్ళజోడులు, ఉచిత మందులు పంపిణీ వంటి మొదలగు సేవలు ఒకే చోట ఏర్పాటు చేయడం జరిగినది అని ,పేద ప్రజలు ఈ ఉచిత వైద్య సేవలు వినియోగించుకోవడం చాలా అభినందనియమని ఆరోగ్యం వ్యాపారంగా మారిన ఈ రోజుల్లో సామాజిక దృక్పథంలో ఉచిత వైద్య శిబిరం ప్రారంభించడం అభినందనీయమని ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం చాల గొప్ప విషయం అని, పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయమని గాంధీ కొనియాడారు. పేద ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం మంచి కార్యక్రమం గాంధీ తెలియచేసారు. మానవతా దృక్పతం తో ఉచితంగా మందులు పంపిణి చేసి పేదల వద్దకు నాణ్యమైన వైద్యాన్ని అందించడం ప్రభుత్వ లక్ష్యం అని ,ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యము పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని తెలియజేసారు. ఈ ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించిన నిర్వాహకులను, డాక్టర్లను ప్రత్యేకంగా అభినదించడం జరిగినది. ప్రతి ఒక్కరు ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని అంతే కాకుండా సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గాంధీ సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, హెచ్ఎంటి శాతవాహన నగర్ కాలనీ ప్రెసిడెంట్ రత్నప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ బాబురావు, ప్రధాన కార్యదర్శి యాదిరెడ్డి, కార్యనిర్వహక కార్యదర్శి వెంకటరావు, కార్యనిర్వహక కార్యదర్శి రామనాథం, రామకోటేశ్వరరావు హెచ్.బి. యస్ అధ్యక్షులు, హనుమంత రాజు హెచ్.బి. యస్ డైరెక్టర్, రామ్మోహన్ రావు, అసోసియేషన్ సభ్యులు,కాలనీ వాసులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని తెలిపిన శిరీష సత్తూరు

హైదరాబాద్ సిటీ, శేరిలింగంపల్లి ప్రతినిధి అంజిబాబు, జూన్ 28, (జన సంఘర్షణ):
శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శిరీష సత్తూరు అత్తగారు, డాక్టర్ నవీన్ కుమార్ తల్లి, సత్తూరు ఎల్లమ్మ ఇటీవల స్వర్గస్తులైనారు. వారి దశదిన కర్మ సందర్భంగా మహబూబ్‌నగర్ అన్నపూర్ణ గార్డెన్స్ లో ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాస్ రెడ్డి, మేయర్ మమత, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ అనిత, మునిసిపల్ చైర్మన్ అనిత, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బోయపల్లి నారాయణ, జీహెచ్ఎంసి ఈఈ గోవర్ధన్ తదితర ప్రజాప్రతినిధులు హాజరై, కుటుంబ సభ్యులను కలిసి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు



# రెండు చుక్కలు జీవితాంతం రక్షణ

- పోతంగల్ (పాత): నిండు జీవితానికి రెండు చుక్కలు పోలియో దినం





పోతంగల్ (పాత) ప్రాథమిక పాఠశాల పల్స్ పోలియో ఆదివారం సందర్భంగా కాలనీలోని చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. పబ్బుశేఖర్ మాట్లాడుతూ.. అప్పుడే పుట్టిన పసికందు నుండి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయడం వలన పోలియో వ్యాధి రాకుండా అరికట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఆశ వర్కర్స్ సునీత, శారద తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధిత రైతు కుటుంబానికి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పరామర్శ

నిజామాబాద్/జూన్ 28/(జన సంఘర్షణ)
ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమైన రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్ నివాసాన్ని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ సందర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. జరిగిన నష్టంపై విచారం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం తరఫున అందుబాటులో ఉన్న సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఇలాంటి క్లిష్ట సమయంలో కాంగ్రెస్ పార్టీ బాధిత కుటుంబానికి అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. కుటుంబ సభ్యులకు అవసరమైన సహాయ సహకారాల కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకునేలా చూస్తామని హామీ ఇచ్చారు.



# కిమయా గైనిక్, ఫర్టిలిటీ సెంటర్ ప్రారంభోత్సవంలో బండి రమేష్

హైదరాబాద్ సిటీ, కూకట్పల్లి ప్రతినిధి అంజిబాబు, జూన్ 28, (జన సంఘర్షణ):
తెలంగాణ కమ్మ సంఘం కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ బండి రమేష్, కైతలాపూర్ డివిజన్ ఆంజనేయ నగర్‌లో డాక్టర్ సంహిత అలుకూర్, డాక్టర్ జుహుల్ పటేల్ వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పాల్గొని కిమయా గైనిక్ ఉ ఫర్టిలిటీ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్య బృందానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, మహిళల ఆరోగ్యం మరియు సంతానోత్పత్తి వైద్య సేవల్లో ఈ కేంద్రం ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం నిర్వాహకులు వారి కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఏఎంసి చైర్మన్ పుష్పా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు లక్ష్మయ్య, తూము వినయ్ కుమార్,భాశెట్టి ప్రభాకర్, సప్పిడి భాస్కర్, కాస నర్సింహా యాదవ్, జోజమ్మ ఎండీ నయీమ్, పాషా తదితరులు పాల్గొన్నారు.



# సర్ పేరుతో ప్రతిపక్ష ఓట్ల తొలగింపే కేంద్ర లక్ష్యం

- చింతల నిర్మల రెడ్డి
- ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ నిరంతర పోరాటం....
- ప్రతి ఓటును కాపాడుకునేందుకు అప్రమత్తంగా ఉండాలని పిలుపు

హైదరాబాద్,/ జూన్ 28/ (జన సంఘర్షణ):
బీజేపీ ప్రభుత్వం తమకు వ్యతిరేకంగా ఉండే ఓటర్లను లక్ష్యంగా చేసుకుని స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను అమలు చేస్తోందని టీపీసీసీ మహిళా విభాగం ఉ పాధ్యక్షురాలు చింతల నిర్మల రెడ్డి ఆరోపించారు. సర్ పేరుతో ప్రతిపక్ష ఓట్ల తొలగింపే కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆమె విమర్శించారు. బీజేపీ ఓట్లు, సీట్లతో పాటు రాజకీయ పార్టీలను చీల్చే కుట్రలకు కూడా పాల్పడుతోందని ఆమె అన్నారు. ఓటు హక్కును హరించడం మానవ హక్కుల ఉల్లంఘనతో సమానమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతోందని, లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేపడుతున్న పోరాటానికి ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంపై బీజేపీ దాడులు చేస్తోందని, వాటిని తిప్పికొట్టేందుకు కాంగ్రెస్ శ్రేణులు సమాయత్తం కావాలని సూచించారు. ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ ఉదంతమే బీజేపీ కుట్ర రాజకీయాలకు నిదర్శనమని పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలను విస్మరిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ, ప్రజాస్వామ్య పరిరక్షణ మరియు రాజ్యాంగ విలువల సంరక్షణ కోసమే కాంగ్రెస్ పోరాటం చేస్తోందని తెలిపారు. ప్రతి ఓటు విలువైనదని, ఒక్క ఓటు కూడా తొలగిపోకుండా పరిరక్షించేందుకు కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలని కోరారు. సర్ ప్రక్రియలో ప్రతి ఓటును కాపాడుకునేందుకు అప్రమత్తంగా ఉండాలని, బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిరంతర పర్యవేక్షణ అవసరమని అన్నారు. డౌట్ ఓట్లు, ఓటర్ మ్యాపింగ్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఓటర్ల జాబితా తుది రూపు దాల్చే వరకు కాంగ్రెస్ కార్యకర్తలు అప్రమత్తంగా వ్యవహరించాలని చింతల నిర్మల రెడ్డి సూచించారు.



## పల్స్ పోలియో కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన బండి రమేష్

హైదరాబాద్ సిటీ, కూకట్పల్లి ప్రతినిధి అంజిబాబు, జూన్ 28, (జన సంఘర్షణ):



కూకట్పల్లి నియోజకవర్గంలో పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం రోజు విస్తృతంగా జరిగింది. కెపిహెచ్బి టెంపుల్ బస్టాప్ వద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. చిన్నారులకు చుక్కల మందు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులు ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. పోలియో రహిత రాష్ట్రంగా తెలంగాణను చెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించుకుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని పటిష్టంగా ఏర్పాటు చేశారన్నారు. ఈ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రజలు అధికారులు సక్సెస్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ బాపమ్మాయ్, హెల్త్ అసిస్టెంట్ రోజా, సుజాత,ఆశా వర్కర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పిడికిటి గోపాల్ చౌదరి రంగమోహన్, రామారావు, చలసాని నలినీ కాంత్, కళ్యాణ్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత ఘనంగా శివ దుర్గ ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం

- ముఖ్యఅతిథిగా హాజరైన టిపిసిసి ఉపాధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్.

హైదరాబాద్ సిటీ, కూకట్పల్లి ప్రతినిధి అంజిబాబు, జూన్ 28, (జన సంఘర్షణ):



కాంగ్రెస్ పార్టీ నాయకుడు దండగుల యాదగిరి ఆధ్వర్యంలో బోయిన్పల్లిలో ఆదివారం రోజు శివ దుర్గ ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.నవగ్రహ విగ్రహాలను ఇక్కడ ప్రతిష్టించారు. ఈ సందర్భంగా భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన సంతర్పణ గావించారు. నిర్వాహకులను రమేష్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున యాదవ్, పుష్ప రెడ్డి, లక్ష్మయ్య,రాజేందర్, శివ, సతీష్, షాహనషా, రాము తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడకు తరలి వెళ్ళిన బిఆర్ఎస్ నాయకులు



పోతంగల్/జూన్28/(జన సంఘర్షణ)

పోతంగల్ మండలంలోని వివిధ గ్రామాల నుంచి బి ఆర్ఎస్ నాయకులు, డాక్టర్ హకీమ్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం, బి ఆర్ఎస్ పార్టీ సభ్యత్వం, ఎస్ఆర్ఐ సమావేశం కు, కొరకు బాన్సువాడకు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, జీవన్ రెడ్డి, హనుమంత్ షిండే, కామారెడ్డి జిల్లా మాజీ జడ్పీ ఛైర్మన్ రాజు, బాన్సువాడ నియోజకవర్గం ఇంచార్జ్ బాజిరెడ్డి గోవర్ధన్, బాన్సువాడ నాయకులు జుబేర్, ఎలమంచి శ్రీనివాసరావు, కోటగిరి మండలం నాయకులు తేల రవి, పోతంగల్ మండల బి ఆర్ఎస్ అధ్యక్షుడు హకీమ్, పార్టీ అధ్యక్షుడు నవీన్, సాగర్, గనుశామ్, జలాల్ తదితరులు పాల్గొన్నారు.

## శుక్రవారం రోజున బారడి పోచమ్మ పండుగ బోనాలు..

పోతంగల్/జూన్ 28/(జన సంఘర్షణ)



పోతంగల్ గ్రామ ప్రజలకు తెలియజేయునది ఏమనగా తేదీ 03,07,26, అనగా శుక్రవారం రోజున బారడి పోచమ్మ పండుగ నిర్వహించడం జరుగుతుంది.. కావున, పోతంగల్ గ్రామ ప్రజలు, ప్రతి ఇంటి నుండి బోనాలు, తీర్థప్రసాదాలతో, తీసుకువచ్చి, బారడి పోచమ్మ పండుగని జయప్రదం చేయగలరని ప్రతి ఒక్కరికి పేరుపేరునా విజ్ఞప్తి చేస్తూ తెలియజేయడం జరుగుతుంది.. మీ పొతంగల్ గ్రామస్తుడు డైనమిక్ యువ నాయకుడు, పబ్బా శేఖర్ పేర్కొన్నారు.

## ఉమ్మడి మండలంలో ప్రశాంతంగా పల్స్ పోలియో

- పోలియో కేంద్రాలను ప్రారంభించిన ఆయా గ్రామాల సర్పంచులు
- పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది

కోటగిరి,/జూన్28/( జన సంఘర్షణ):

నిజామాబాద్ జిల్లా కోటగిరి ఉమ్మడి మండలంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో గ్రామ సర్పంచ్ ల చేతుల మీదుగా పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. కోటగిరి ఉమ్మడి మండలంలో 56 బూత్ లను ఏర్పాటు చేసి ఆరోగ్య సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు,అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు, వాలంటీర్స్ పల్స్ పోలియో కేంద్రాలలో ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలను వేశారు. ఉమ్మడి మండలంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి పొతంగల్ పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్. అలీముద్దీన్ , కోటగిరి సిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుప్రియ అభినందించారు. కోటగిరి మండల కేంద్రంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బర్ల మధుకర్ , సుంకిని గ్రామంలో పోతంగల్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు షాజీ పటేల్ ,బస్వాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ సర్పంచ్ పుట్టా శ్రీధర్, అడ్ కాస్ పల్లి గ్రామంలో సర్పంచ్ రెడ్డి రామకృష్ణ, ఎత్తోండ గ్రామంలో సర్పంచ్ శ్వేతా సూర్యకాంత్ , యాద్గార్ పూర్ గ్రామంలో సర్పంచ్ షేక్ గౌస్, ఎత్తోండ క్యాంప్ లో సర్పంచ్ గైని వీరమని అర్జున్, వల్లభాపూర్ గ్రామంలో సర్పంచ్ పుష్పబాయి విఠల్ పటేల్, దోమలేడిగి గ్రామంలో సర్పంచ్ దేవిక శ్రీధర్, టాక్లి గ్రామంలో సర్పంచ్ మగరే పద్మావతి సాయికిరణ్, సోంపూర్ గ్రామంలో సర్పంచ్ కోమల్ సంజయ్ పటేల్, పి ఎస్ ఆర్ నగర్ గ్రామంలో సర్పంచ్ రాంబాయి, కొల్లూరు గ్రామంలో సర్పంచ్ లోని జగన్, హెగ్డోలి గ్రామంలో సర్పంచ్ నాగరాజు, హంగర్గా ఫారం గ్రామంలో సర్పంచ్ రజియా బేగం, తిరుమలాపూర్ గ్రామంలో సర్పంచ్ బోయ సైదవ్వ, పోతంగల్ గ్రామంలో సర్పంచ్ సంధ్య హనుమాన్లు, హంగర్గ గ్రామంలో సర్పంచ్ ఉదయ్ భాస్కర్, కారేగాం గ్రామంలో సర్పంచ్ సునీల్, చేతన్ నగర్ గ్రామంలో సర్పంచ్ కాంత సునీల్ , బాకర్ ఫారం గ్రామంలో సర్పంచ్ శ్రీనివాసరావు, కొడిచెర్ల గ్రామంలో సర్పంచ్ కవిత ఈర్వంత్ రావ్ , కల్లూరు గ్రామంలో సర్పంచ్ రామిరెడ్డి, ఎస్సార్ నగర్ సర్పంచ్ దేగాం హనుమంతు, జల్లపల్లి ఆబాదిలో సర్పంచ్ వివేక్, జల్లపల్లి ఓల్డ్ విలేజ్ లో సర్పంచ్ లతా రవి, జల్లాపల్లి తండాలో సర్పంచ్ రాజు, జిల్లపల్లి ఫారం లో సర్పంచ్ దస్తగిరి, ఎక్లాస్పూర్ గ్రామంలో సర్పంచ్ ఈరువంతరావు పటేల్, ఏ క్లాస్ పూర్ క్యాంపు గ్రామంలో వెల్లంకి సీతా కుమారి, సుద్దులం గ్రామంలో సర్పంచ్ మీనా జగ్గు పటేల్, శుద్ధులంతాండా గ్రామంలో సర్పంచ్ మౌనిక విజయ్, రాంపూర్ గ్రామంలో సర్పంచ్ శామ్ కీ బాయి శంకర్,ఆధ్వర్యంలో పల్స్ పోలియో కేంద్రాలను ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. ఈ సందర్భంగా కోటగిరి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బర్ల మధుకర్,బస్వాపూర్ సర్పంచ్ పుట్ట శ్రీధర్ మాట్లాడుతూ... పోలియో వ్యాధి నివారణ



కోసం కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రతి ఇంట్లో ఉన్న ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ సూపర్వైజర్లు సునీత,మంజుల,సుహాసిని,నాగ శ్రీ,హిమాంజలి,దీక్ష,బస్వపూర్ అంగన్వాడీ కార్య కర్త సునీత,ఆశ వర్కర్ జ్యోతి, వాలంటీర్స్ రమాదేవి,జ్ఞానేశ్వర్,బస్వాపూర్ గ్రామస్తులు వెంకన్న, చందర్,శ్రీనివాస్ రావు,బద్రి తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో కుట్ర జరుగుతోంది

- బాన్సువాడలో బారాస జెండా ఎగడంఖాయం
- పోచారంను మళ్లీ బీఆర్ఎస్ లోకి రానియ్యం: ప్రశాంత్ రెడ్డి..
- కే.ఆర్.సురేష్ రెడ్డి

బాన్స్వాడ ప్రతినిధి/జూన్ 28/(జన సంఘర్షణ)

దేశంలో కుట్రలు జరుగుతున్నాయని, బీఆర్ఎస్ శ్రేణులు ఢిల్లీ నుంచి హైదరాబాద్ వరకు అప్రమత్తంగా ఉండాలని మాజీ రాజ్యసభ సభ్యుడు కే.ఆర్. సురేష్ రెడ్డి అన్నారు. ఆదివారం బాన్సువాడలో జరిగిన బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు, సర్ అవగాహన సన్నాహక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కుట్ర ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ప్రక్రియలో పార్టీ కార్యకర్తల ఓట్లు తొలగించకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మాజీ ఎంపీ, మాజీ స్పీకర్ కే ఆర్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ, అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా తొలగించవద్దని, ప్రాంతీయ పార్టీలపై ఢిల్లీలో కుట్ర జరుగుతోందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్ర చేశారని, తెలంగాణకు కేసీఆర్ అవసరమని పేర్కొన్నారు. ప్రాంతీయ పార్టీ లను కాపాడుకోవాలని అన్నారు.మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూబీజేపీ ఎన్నికలు ఉన్నచోట ఎస్ఐఆర్ పెడుతోందని, ఓటర్ల పట్ల అప్రమత్తంగా ఉండి ఓట్లు తొలగించకుండా చూడాలని సూచించారు. 24 గంటల కరెంట్ లేదని, రైతులు మోసపోయారని, రేపు ఎన్నికలు



వస్తే బాన్సువాడలో బీఆర్ఎస్ గెలుస్తుందని అన్నారు. రేవంతు రైతులు, ప్రజల పట్ల గౌరవం లేదని, బడ్జెట్లో కోత విధిస్తున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిమాటాడుతూ కేసీఆర్ వల్లే తెలంగాణ సాధ్యమైందని,పదేళ్లు రాష్ట్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దారని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ను దోచుకుంటోందని అన్నారు.రైతులకు ఇచ్చిన హామీలు విస్మరించారని అన్నారు. 2 లక్షలరుణమాఫీ సగం మందికే చేశారని, యూరియా కొరతఉందని, రైతు బంధు, భరోసాలో మోసం చేశారనిఆరోపించారు. మహిళలకు 2500, తులం బంగారం, 2లక్షల ఉద్యోగాల హామీలు నెరవేరలేదని, రేవంత్పోవాలి, కేసీఆర్ రావాలి అనేదే రాష్ట్రంలో డిమాండ్అని స్పష్టం చేశారు. తెలంగాణ అస్తిత్వానికి ప్రమాదంవచ్చిందని, బీజేపీ ఎంపీ తెలంగాణను మరోపాకిస్తాన్గా పోల్చారని ఆవేదన వ్యక్తం చేశారు.పోచారం వెళ్లినా బాన్సువాడలో బీఆర్ఎస్గెలుస్తుందని సర్వేలు చెబుతున్నాయని, కేటీఆర్ఆయనను పార్టీలోకి తీసుకోమని చెప్పారని తెలిపారు.ఈ సందర్భంగా గతంలో పోచారం గురించి రేవంత్ మాట్లాడిన ఆడియోను వినిపించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు మాజీఎమ్మెల్యే తదితరులు పాల్గొన్నారు.

## హంగరగ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమం

- పిల్లలకు పోలియో చుక్కలు వేసిన సర్పంచ్ ఉదయ్ భాస్కర్

హంగర/ జూన్28/(జన సంఘర్షణ)



పొతంగల్ మండలంలోని హంగర గ్రామపంచాయతీలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉదయభాస్కర్, పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "పోలియో రహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి వారి ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు బాటలు వేయాలి" అని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. గ్రామంలోని అర్హులైన చిన్నారులందరికీ పోలియో చుక్కలు అందేలా వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు గ్రామ సర్పంచ్ ఉదయభాస్కర్, గ్రామస్తులు, ముత్యాల సాయిలు, వీరేష్, విట్టల్ కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం

కోటగిరిఏత్తొండ/జూన్ 28,/ ( జన సంఘర్షణ)



"రెండే చుక్కలు... జీవితానికి వెలుగులు!" "మీ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి వారి బంగారు భవిష్యత్తును కాపాడండి." 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ప్రతి తల్లిదండ్రులకు విజ్ఞప్తి. ఈ కార్యక్రమంలో ఎత్తొండ గ్రామ సర్పంచ్ శ్వేత సూర్యకాంత్ ఆశ వర్కర్స్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

Printed, published and owned by **Rachamallu Madhavi** Printed at **Kranthi Printing Press**, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : **Rachamallu Madhavi**. **RNI Reg No :tel/2024/89323,** Cell 6305026524, Email:janasangarshana@gmail.co